కం. అన్నపూర్ణయ్యగారి ఉపన్యాసం —3-వ పేజీ

మహాసదిప్రాజెక్టు —2-వ పేజీ

316329

ఆంధ్రపత్రిక.

బొంబై ప్రభుత్వంపై కాంగ్రెస్ దావా —2-వ పేజీ

క్విస్లింగ్‌కు ఉద్యోగం —2-వ పేజీ

The Andhra Patrika, Madras. | Regd. No. 1118. Vol 32. SATURDAY. 8th September, 1945. No. 134. వెల ఒకఅణా | Founder : K. Nageswara Rao.

"బ్రిటిష్ కార్మికప్రభుత్వవిధానం అమలుజరగాలి"

భారతసమస్యపై పార్లమెంట్ సభ్యులప్రకటన

"ఎన్నికలలో వాస్తవమైన ప్రజాభిప్రాయం స్పష్టపడాలి"

పారస్వాతంత్ర్యహక్కులవిషయమై సూచనలు

లండన్, సెప్టెంబర్ 6: భారతదేశపరిస్థితినిగురించి పునరాలోచన చేసేనిమిత్తం వైస్రాయ్ వేవెల్‌ను లండన్ ఆహ్వానించినందుకూ, భారతదేశంలో ఎన్నికలు జరపడానికి నిశ్చయించినందుకూ తమ ఆమోదం తెలుపుతూ 50 మంది పార్లమెంటుసభ్యులు చేసిన ఒక ప్రకటనను రెజినాల్డ్ సొరెన్సన్ ఇవ్వాళ పత్రికలకు విడుదలచేశాడు.

భారత జాతీయాశయాలపట్ల సానుభూతిగల వ్యక్తులు కూడా చాలామంది ఈ ప్రకటన పత్రంమీద సంతకాలు చేశారు.

భారతదేశంలో రాజకీయఖైదీల నందరినీ విడుదలచేయాలనీ, పత్రికా, ప్రసంగ, సమావేశ, వ్యవస్థా స్వేచ్ఛ ఉండాలనీ, వ్యక్తులు నిరవరోధంగా సంచరించే అవకాశం ఉండాలనీ, బ్రిటిష్‌ప్రభుత్వం భారతదేశం యెడల వహించదలచిన విధానాన్ని వెంటనే ఆచరణలో పెట్టాలనీ వారు ఆ ప్రకటనలో కోరారు.

పార్లమెంటులోని కార్మిక పక్షసభ్యులు చాలామంది భారతదేశం విషయంలో తమకుగల అభిప్రాయాలను ఈసమయంలో వెల్లడించడం అవసరమని భావించినట్లు సొరెన్సన్ రాయిటర్ విలేఖరితో అన్నాడు. కార్మికప్రభుత్వంపై తమకు చాలా ఆశలున్నాయనీ, అందుచేత ఈ ప్రకటన చేయడం ప్రభుత్వాన్ని విమర్శించాలని కాదనీ, కార్మికపక్షంలో చాలామందీ, తదితరులుకూడా భారతదేశ వ్యవహారాలను ఇతర వ్యవహారాలతోపాటు గానే ఎంచుతున్నారని భారతీయ మిత్రులకు సూచించేందుకేననీ సొరెన్సన్ తెలిపాడు.

బ్రిటిషు ప్రజానీకపు అభీష్టానికీ, మిత్రరాజ్య ప్రణాళిక ఆశయాలకూ అనుగుణంగా ప్రభుత్వం త్వరలో భారతదేశంఎడల తానువహించే విధానాన్ని ఆచరణలో పెట్టాలని ఆ ప్రకటనలో కోరారు.

ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రజాభిప్రాయం ప్రకటిత మవడానికి అనువుగా జరుగుతాయని భారతదేశానికీ, ప్రపంచానికీ హామీ ఇవ్వాలనికూడా ప్రకటనలో ఉన్నది.

కాంగ్రెస్‌కు వ్యవధి ఇవ్వాలి

భారత జాతీయకాంగ్రెస్ శాఖలు బహుకాలంగా అణిచివేయబడి ఉన్నాయి కనుక, కాంగ్రెస్ కార్యకర్తలూ, ఆస్తిపాస్తులూ వగైరా చాలాభాగం స్వాధీనమైపోయాయి కనుకనూ మళ్లీ యథాస్థితిలోకిపచ్చి మామూలుగా పనిచేయ కలిగేందుకు కాంగ్రెసుకూ, తదితర ట్రేడ్‌యూనియన్ ఉద్యమాలకీ తగిన వ్యవధి ఇవ్వాలనికూడా ఆ ప్రకటనలో ఉన్నది.

ఇట్టి అవకాశం వారికి ఇవ్వకపోతే, వచ్చే ఎన్నికలు ప్రజాభిప్రాయాన్ని యథాతథంగా ప్రకటించజాలవనీ, భారత సమస్యా పరిష్కారానికి ప్రజాభిప్రాయం సరిగ్గా ప్రకటితం కావడం అత్యావశ్యకమనీ కూడా ఆ ప్రకటనలో ఒక హెచ్చరిక ఉన్నది.

భారత ప్రజానీకంలో బహు కొద్దిమందికే ఓటుచేసే హక్కున్నదనీ, జైలులో ఉన్నారన్న కారణంచేత చాలామంది జాతీయ నాయకులూ, కాంగ్రెస్‌వాదులూ, ట్రేడ్‌యూనియన్ వర్కర్లూ ఓటుచేసే హక్కు కోల్పోయేటట్లున్నారనీ వినవచ్చిన అంశం విషయమై ఈప్రకటన చేసినవారు ఆందోళన జరిపుచ్చారు.

పైవర్గాన్న వర్గాలకు ఓటుచేసే హక్కును నిరాకరించే నిబంధనలను సవరించి, ప్రజలలో బహుసంఖ్యాకులు, ముఖ్యంగా కార్మికులు, ఓటుచేసేందుకు అవకాశం కలిగించాలని ఆ ప్రకటనలో కోరారు.

ఎన్నికలు సేచ్ఛగా జరగడానికి 93 వ సెక్షన్ పాలన అంతరించడం అవసరమనీ, శాసనసభలను రద్దుచేయడానికి ముందు వాటిని సమావేశపరచాలనీ వారు సూచించారు.

భారతప్రభుత్వం ప్రజల ప్రతినిధిగా ఉండేటట్లు పునర్నిర్మితమవాలనీ, అటువంటి ప్రభుత్వం ఏర్పడకుండాచేసే అవకాశం ఏ వ్యక్తికీ, వర్గానికీ ఉండరాదనీ కూడా వారు హెచ్చరించారు.

అనధికారతీర్మానాలు 14-వ తేదీలోగా పంపాలి

పూనా, సెప్టెంబరు 6 : ఎ. ఐ. సి. సి. సమావేశంలో చర్చించడానికి సభ్యులు ప్రతిపాదించ తలిచేఅనధికార తీర్మానాలు సెప్టెంబరు 14 లోగా పూనాలోని ఎ. ఐ. సి. సి. ఆఫీసుకు అందాలని కాంగ్రెసు కార్యదర్శి కృపలానీగారు ప్రకటించారు.

శరణాగతి పత్రమును సంతకముచేయ ముస్సోలినీ ఓడపైకి పోతున్న జపాను ప్రతినిధులు యూసోవీ రెడియోఫోటో.

ఫ్రాంకోపదవీ త్యాగం?

మాడ్రిడ్, సెప్టెంబరు 6 : స్పెయిను నియంత జనరల్ ఫ్రాంకో తన ప్రధానామాత్య పదవిని సీనర్ బిల్బావోకు అప్పగిస్తాడని ఇక్కడ రాజకీయ వర్గాలవారు అనుకుంటున్నారు. సీనర్ బిల్బావో అధికారం స్వీకరించినప్పటికీ, నామ మాత్రంగానేవుంటాడనీ, విదేశమంత్రి ఆర్డాజోన్ వ్యవహారమంతానడుపుతాడనీ తెలుస్తున్నది.

ప్రెస్ సెన్సార్‌షిప్ రద్దు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 7: ప్రెస్ సెన్సార్‌షిప్ నిబంధనలు నేటి మధ్యాహ్నంతో రద్దయినట్లు తెలుస్తున్నది.

తాత్కాలిక 'అరువుకాలు' పద్ధతి: అమెరికా ఆర్థికసహాయం

ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రసంగం

దేశపునర్నిర్మాణ కార్యక్రమ సూచనలు

వాషింగ్టన్, సెప్టెంబరు 6 : "యుద్ధసమయంలో ఏర్పాటుచేసిన 'అరువు, కాలు' విధానాన్ని హఠాత్తుగా ఆపివేసి, మిత్రరాజ్యాలకు సరఫరాలు ఆపివేశాము. ఇందువల్ల కలిగిన ఇబ్బందిని తొలగించడానికి 'తాత్కాలిక అరువుకాలు' పద్ధతికింద మిత్రరాజ్యాలకు సరఫరాలు అందజేయవలసివున్నది. ఈ విషయమై త్వరలో కార్యాచరణకు దిగడం అవసరం."అని ప్రెసిడెంట్ ట్రూమన్ అమెరికన్ కాంగ్రెస్ సమావేశంలో దీర్ఘ ఉపన్యాసం ఇస్తూ తెలియజేశారని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి విలియం హార్డ్‌కాజిల్ రేడియోలో ప్రకటిస్తున్నాడు.

"ఏవిధమైన అంతరాయమూ లేకుండా అమెరికా సరఫరాలు మిత్రరాజ్యాలకు అందాలని మన కోరిక. ఈ విషయంలో తమ తమ సమాలోచనలను పరిశీలనలను సత్వరమే, పూర్తిచేయవలసిందని కార్యనిర్వాహకాధికారులకు ఉత్తర్వు సైతం చేశాను."

ఏపద్ధతిలో ఈ సరఫరాలను అందజేయదలచిందీ ట్రూమన్ తెలియజేయలేదు.

ప్రెసిడెంటు ట్రూమన్ ప్రసంగంలోని వివరాలు: "నిఘార్సులు అందగానే సత్వరమే కార్యాచరణకు దిగవలసి వున్నదని కాంగ్రెసుకు తెలియజేస్తున్నాను... (1)మిత్రరాజ్య పునరుద్ధరణ సంఘానికి అదనంగా 55 కోట్ల డాలరులను ఇవ్వవలసివుంటుంది. (2) జాతిరక్షణకు సమగ్రవిధానాన్ని అనుసరించాలి. ఇందు నిమిత్తం సేనలన్నిటినీ ఏకశాఖ కిందికి తీసుకురావాలి. ఏటంశక్తిని కంట్రోలు చేయాలి. (3) బ్రహ్మాండమైన అమెరికన్ నౌకాబలాన్ని ప్రభుత్వ ఆధ్వర్యం నుంచి మార్చి చేశీయులకు, విదేశీయులకు అమ్మడానికి వీలుగా కాంగ్రెసు శాసన నిర్మాణం చేయాలి. (4) అరువుకాలు కింద మిత్రరాజ్యాలకు మనదేశం 4,200 కోట్ల డాలర్ల విలువగల సహాయం ఇచ్చింది. ఇంత ఋణాన్ని రొఖరూపంలోనే మిత్రరాజ్యాలు తీర్చడం అసంథవం. సర్వప్రపంచ ఆర్థిక సౌష్ఠవానికి భంగం కలిగించని అన్యమార్గాలను అవలంబించాలి."

ఇంగ్లాండు అమెరికాల ఆర్థిక రాయబారాలు వచ్చే సోమవారంనాడు ప్రారంభం కాబోతున్నవి. తాత్కాలిక పద్ధతి ఒకటి ఆ సమాలోచనలవల్ల ఏర్పడుతుంది. సమాలోచనలు పూర్తి అయిన తర్వాత కాంగ్రెసుకు సిఫార్సులు చేయడమవుతుంది. మిత్రరాజ్యాలు అరువుకాలు బాకీలను రొఖరూపేణా చెల్లించలేవు. ఇంతమాత్రంచేత ఆ బాకీలు రద్దవుతవని చెప్పడం లేదు. యుద్ధసమయ ఆర్థిక సహకార విధానాన్ని శాంతిసమయ సహకారవిధానంగా మార్చవలసివున్నది. అంతర్జాతీయ ద్రవ్యనిధి స్థాపనకై బ్రెటన్‌వుడ్స్ సమావేశంలో పథకం వేశాము. ఎగుమతి దిగుమతిబ్యాంకు అధికారాలను సైతం విస్తరించబోతున్నాము. అంతర్జాతీయ ద్రవ్యసహాయ విషయంలో గవర్నమెంటు నుత్తపద్ధతిని తొలగించాలంటే జాన్సన్ చట్టాన్ని రద్దుచేయవలసివుంటుంది. ప్రైవేట్ ఋణాలు సైతం తీయవచ్చు. విదేశీయ అవసరాలు ఏవేవో నిర్ణయించవలసిందని ఎక్జిక్యూటివ్ ఏజెన్సీలకు ఉత్తర్వులు జారీ చేస్తున్నాను. యుద్ధసంక్షుభిత దేశాలకు చేతనైన సహాయమంతా చేస్తామని త్రికరణ శుద్ధిగా మాట యిచ్చాము. మన ప్రభుత్వం ఈమాట నిలుపుకొనేటట్లే కాంగ్రెస్ సహాయపడుతుందని ఆశిస్తున్నాను.

యుద్ధ సమయంలో మనం నిర్మించిన నౌకల అమ్మకం విషయమై కొనుగోలు బారులు ఇప్పటికే మేరీటైమ్ కమిషన్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకున్నారు. అమెరికన్ నౌకా కంపెనీలు వ్యాపార వ్యవహారాలు ప్రారంభించవచ్చు. నౌకలపై ప్రభుత్వ కంట్రోలు పోయిన వెంటనే ఇది సాధ్యపడుతుంది. మనకు అవసరంలేని నౌకలను విదేశీయ మార్కెట్లలో సైతం అమ్మవచ్చు.

"యుద్ధ విజేతలమైన మనం ఈ దేశంలో ఉత్తమ జీవితస్థాపన ఉత్కృష్ట ప్రపంచ నిర్మాణానికి సహాయపడాలి."

అకాలీలకు లీగుకు రాయబారములు జరుగుటలేదు

కలకత్తా, సెప్టెంబరు 6: అకాలీలకును ముస్లిమ్‌లీగుకును రాయబారములు జరుగుచున్నవని పంజాబు ముస్లిమ్‌లీగు అధ్యక్షుడు మామ్‌డోట్‌నవాబు గావించిన ప్రకటనను పంజాబు డెవలప్‌మెంటు శాఖ మంత్రి సర్దార్ బలదేవ్ సింగుగారనిరి.

'అకాలీనాయకు డిప్పుడు లీగుతో రాయబారములు చేయుటలేదు. పాకిస్థాను ప్రాతిపదికపై ఎవ్వరు లీగుతో ఒడంబడిక చేసికొనలేదు.' అని ఒక ఉపన్యాసములో ఆయనచెప్పెను. రాబోవు ఎన్నికలలో పాకిస్థాను ప్రతికూలురు ఎన్నుకొనబడుటకై కలకత్తానక్కులు తమ పలుకుబడిని ఉపయోగింపవలెనని సర్దారుగారు ఉద్బోధించిరి. (అ. ప్రె.)

సతారాజిల్లా స్థితిగతులు

జిల్లాకాంగ్రెస్ కార్యవర్గతీర్మానం

పూనా, సెప్టెంబరు 6 : సతారాజిల్లా కాంగ్రెసు కార్యవర్గమువారు సెప్టెంబరు 4 వ తేదీన సమావేశము అయినారు. సతారాజిల్లా స్థితిగతులను పర్యాలోకనము చేశారు. ఆ స్థితిగతు లన్నిటికిన్నీ కారకులు ప్రభుత్వమువారు అని తీర్మానము చేసినారు. గవర్నమెంటువారు పోలీసులను మిలటరీనీ తీసివేసిసమష్టిగా వేసిన జుల్మానాలను వసూలుచేయడము మాని వేసి ప్రజాప్రతినిధుల సలహాలను తీసుకొని ప్రజాప్రతినిధుల అనుమతితో సహకారము పరిపాలనా నిర్వహణము సాగించేట్లయితే సతారాలో మామూలు పరిస్థితులు ఏర్పడుతవని కాంగ్రెసు కార్యవర్గమువారు అభిప్రాయపడ్డారు.

ఈ సమావేశానికి కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యుడు శంకరరావుదేవు, పి. హెచ్. పట్వర్ధన్ అను రావు సాహెబు పట్వర్ధన్ హాజరు అయినారు.

సతారా కాంగ్రెసు కార్యవర్గమువారి తీర్మానము.

"సతారాజిల్లా సంఘటనలను గురించి గవర్నమెంటువారు కిందటి మాసమునుంచీ ప్రకటన ప్రచారము ఆరంభించినారు. ఆ ప్రకటనలను ఆంగ్లో ఇండియన్ పత్రికలు బలపరుస్తున్నవి. ఈ ప్రచారము అంతా పాక్షికముగానూ వక్రమార్గముగానూ నిజముగా హానికరము గానూ ఉంది. స్థితిగతులు ఇంకుల్లబాను పడడము కన్నా పాడై పోకతప్పదు.

1942 సంవత్సరానికి పూర్వము సతారాజిల్లాలో అందులో ప్రత్యేకముగా దక్షిణపు తాలూకాలలో అనేక ప్రదేశాలలో బహిరంగముగా బందిపోట్లు దోపిళ్లు సాగుతూఉంటే పోలీసువారి మద్దతుగానీ ప్రమేయముగానీ లేకుండా అటువంటి పనులు జరగవని ప్రజలు అనుకోడము సహజము.

1942 సంవత్సరము ఆగస్టు 9 వ తేదీన దేశనాయకులను అరెస్టుచేసిన తరువాత దేశమంతటా ఉద్యమము బయలుదేరింది. గవర్నమెంటువారు అతి నిర్దాక్షిణ్యముగా ప్రజాపీడనము ఆరంభించినారు. శాంతియుతముగానూ నిరాయుధులుగానూ కైదు యాత్రలు బయలుదేరితే వారిమీద పోలీసులు తుపాకులు బారుచేసి కాల్పులు సాగించినారు. అనేక ప్రదేశాలలో నిరపరాధులయిన కైదులు కాంగ్రెసు ప్రచారకులు కాల్పులకు ఆహుతి అయినారు. దేశసంరక్షణ నిబంధనలకింద ఏవిధమయిన విచారణలేకుండా అనేక వేలమందిని నిర్బంధములో ఉంచినారు. ఆహారపదార్థాలు వస్త్రాలు క్షీణముగా లేరును అయిపోయినవి. అక్రమముగానూ దురాగతముగానూ యథేచ్ఛగానూ ప్రజలదగ్గిర

2 వ పేజీ చూడుడు

టాంజీర్ భవిష్యత్తు

మాడ్రిడు, సెప్టెంబరు 6: టాంజీరు విషయములో ప్యారిసు నగరమందు నిర్ణయింపబడిన వ్యవహారపద్ధతినిగూర్చి స్పెయిను ప్రభుత్వవిదేశాంగమంత్రి స్పెయిను ప్రజలకు యీ క్రిందిప్రకటన చేసెను.

టాంజీరునుంచి స్పెయినుప్రభుత్వసేనలను తొలగించవలెనని మిత్రరాజ్యాలవారు నిర్ణయించిన మతములనుగూర్చి యీ స్పెయిను ప్రభుత్వ ప్రకటనలో ప్రస్తావింపబడలేదు.

స్పెయినుప్రభుత్వము స్పెయినుప్రజల కొరకై చేసినప్రకటనలో యీ క్రిందివిషయములు కలవు:-

టాంజీరులో అంతర్జాతీయ పరిపాలకవర్గము ఏర్పడవలెనని ఫ్రాన్సునూ ఇంగ్లండునూ నిర్ణయించినవి. ఫ్రాన్సు రాయబారియునూ ఆంగ్లరాయబారియునూ యీ నిర్ణయములను సూచించెడి కొన్నితములను స్పెయినుప్రభుత్వానికి అందజేశారు. ఈ అంతర్జాతీయ ప్రభుత్వపద్ధతిని ఆమోదించవలసినదిగా స్పెయినును కోరిరి.

బ్రిటిషువారికి ఫ్రెంచివారికి ప్రత్యుత్తరము వ్యవహార క్రమంగా పంపబడును. కాని యీ విషయమై స్పెయిను ప్రభుత్వం ఆలోచించుచున్నదని మాత్రమే ప్రస్తుతం బ్రిటిషువారికి ఫ్రెంచివారికి స్పెయిను ప్రభుత్వం తెలియజేయడమైనది.

"ఇక జరిగే పరిష్కారయత్నంలో జిన్నా అడ్డుపడడానికి వీలులేదు"

లండన్‌లో వేవెల్ సంభాషణల ఫలితం: వచ్చేవారం వైస్రాయి తిరిగివచ్చే సూచన

లండన్, సెప్టెంబరు 6 :

భారత దేశ వ్యవహారాల విషయమై శ్రద్ధ వహించే మంత్రులసమావేశం యైనతర్వాత, ఆదేశ పువ్యవహారాలలో శీఘ్రగతిని కొంత మార్పుకలిగినట్లు తెలుస్తున్నది. వైస్రాయ్ వేవెల్ వచ్చేవారం చివరలోనే ఇక్కడ్నుంచి వెళ్ళిపోవచ్చునని అంటున్నారు.

వైస్రాయ్ ఈసారి బ్రిఫ్స్ పథకంలోని అంశాలకు తన పథకంలోని అంశాలను జోడించి తీసుకుపోతానని గట్టిగా చెప్పవచ్చు.

ఈ సందర్భంలో 'న్యూస్ రివ్యూ' పత్రిక పరిస్థితిని సంగ్రహంగా ఇట్లా వివరించింది: ఈసారి పథకాన్ని ప్రతిపాదించేటప్పుడు జిన్నా, లీగూ దానిని చెడగొట్టే అవకాశం లేకుండా చూస్తారు. అంటే- (1) జూన్‌లో చెప్పినప్రకారమే వేవెల్ భారతదేశంలోని ప్రధానపక్షాల నుంచి కొందరిని ఎంచుకుని తన కార్యవర్గం ఏర్పరుస్తాడు. (2) బ్రిటిషు ఇండియాలోని 11 రాష్ట్రాల శాసనసభలు వాటి నిష్పత్తిప్రకారం ప్రజాప్రతినిధి పరిషత్తుకు ప్రతినిధులను ఎన్నుకుంటాయి. (3) రాష్ట్రాలూ, సంస్థానాలూ కలిసిఉండే భారత సమాఖ్యకు ఈ పరిషత్తు రాజ్యాంగాన్ని తయారుచేస్తుంది. రాష్ట్రాలుగానీ, సంస్థానాలుగానీ తమకూ ప్రాంతాల ప్రజలలో మూడింట రెండువంతులమంది కోరితే అట్లయితే సమాఖ్యలోంచి విడిపోవచ్చు. (4) భారత, బ్రిటన్ దేశాలకు ఉండవలసిన సంబంధాలు నిర్ధారణ అవుతాయి. భారతదేశం అంతర్జాతీయ సహోదాపాందిబ్రిటిషు కామన్వెల్తునుంచి విడిపోవడానికీ' లేక మిగతా రాజ్యాలతో సమాన ఫాయాన ఉండడానికీ వీలుంటుంది.

క్రిప్స్‌పథకం, తన పథకం

లండన్, సెప్టెంబరు 5 : వైస్రాయి వైకౌంట్ వేవెల్ వచ్చేవారం ప్రారంభంలోనే భారతదేశం వెళ్లిపోతాడని తెలుస్తున్నది. (గ్లోబ్)

"నూత్నసంబంధాలు ఏర్పడాలి"

సింగపూర్‌లో బ్రిటిష్ పునఃప్రవేశం: 'న్యూయార్క్‌టైమ్స్' పత్రిక నిశిత విమర్శ

న్యూయార్కు, సెప్టెంబరు 6: సింగపూర్ పునరాక్రమణను గురించి "న్యూయార్క్ టైమ్స్" పత్రిక ఈ విధంగా వ్యాఖ్యానిస్తున్నది:

"శీఘ్రమైన నూపాతాన్ని నేర్చుకున్న మీదట బ్రిటిష్‌వారు సింగపూర్‌కు తిరిగి వస్తున్నారు కాబట్టి, వారి మకుటం మారివుంటుందనే అనుకోవచ్చు. తమ నిజపరిస్థితిని గురించి శ్రద్ధగా ఆలోచించుకొని బ్రిటిష్‌వారు సిద్ధపడివుండవచ్చు. సింగపూర్ జపాన్ ఆక్రమణకింద బాగా కుమిలిపోయింది. కాని, ఈనాటి సింగపూర్ బ్రిటిషువారు ఆనాడు వదలివేసిన సింగపూర్ కాదని గమనించడం అవసరం. సింగపూర్ సమస్య బ్రిటిషుసామ్రాజ్య సమస్య. సింగపూర్‌ను ప్రబల బ్రిటిష్ నౌకాశ్రయంగా పునర్నిర్మించడానికి వీలున్నదా? ఈ ప్రాంతంపై బ్రిటిషువారు తమ అధికారాన్ని కేంద్రీకరించుకోగలరా? దాన్ని బ్రిటిష్‌నౌక, సేనాబలాలు తమఅధికారంకింద వుంచుకోగలవా? ఈ సింగపూరే బ్రిటిష్ అధికారంకింద 120 సంవత్సరాలనుంచి వుంటూ వచ్చిందని వాదిస్తే ప్రయోజనం లేదు. దాస్య ప్రజ లెవరూ లేని మారప్రాచ్య రాజ్యాలలో బ్రిటిష్ తిరిగి ప్రవేశిస్తున్నదనే విషయాన్ని బ్రిటిషువారు జ్ఞాపకంవుంచుకోవాలి. కొత్త బాటకడ కావాలి. నూతన సంబంధాలను ఏర్పాటుచేసుకోవాలి. ఊహాపోహలనూ, సహనభావాన్నీ, చాకచక్యాన్నీ బ్రిటిష్‌వారు కనబరచాలి. బ్రిటిష్‌వారికి ఈశక్తులన్నీ లేకపోలేదు. కాని, బ్రిటిష్ రాజనీతిజ్ఞులు వీటిని ఉపయోగించాలి."

ఇండియా గవర్నమెంటు

ఫైనాన్సు డిపార్టుమెంటు

న్యూఢిల్లీ, 7—9—1945.

గవర్నమెంటు ప్రకటన

ఇన్‌కంటాక్సు బాధ్యతలేని 1945-55 సం॥పు 5% ఋణము తాలూకు యివ్వ లెక్క తేలినమొత్తము 1945 అక్టోబరు 15-వ తేదీన తిరిగి యిచ్చివేయబడును. 1945 అక్టోబరు 15-వ తేదీనుండి వీటిమీద వడ్డీలేదు.

1881 సం॥ నెగోషియబుల్ యిన్‌స్ట్రుమెంటు ఆక్టు, 25-వ సెక్షనుక్రింద, అక్టోబరు 15 నలపదినముగా ప్రకటింపబడిన నోట్ల తీర్మానమొత్తము అంతకుముందు ఆఫీసులోజున చెల్లింపబడును. ఇవ్వవలసిన తేదీనాడు ఋణతీర్మానమునకు వీలయేటట్లుగా, 1945 సెప్టెంబరు 15-వ తేదీగాని, తరిమిలాగాని వడ్డీ చెల్లింపబడునట్లు ఋణపత్రములమీద వ్రాసి యుంచబడిన లేదా రిజిస్టరుచేయబడిన పబ్లిక్‌డెట్ ఆఫీసులోగాని, ట్రెజరీలోగాని, యింపీరియల్ బ్యాంక్ ఆఫ్ యిండియా బ్రాంచీలోగాని, ఋణపత్రములు కలిగినవారు తమ సెక్యూరిటీలను దాఖలు చేయవలెను.

తీర్మానమొత్తము పొందు విధానమునియొక్క పూర్తి వివరములను పబ్లిక్‌డెట్ ఆఫీసులోగాని, ట్రెజరీలోగాని, యింపీరియల్ బ్యాంక్ ఆఫ్ యిండియా బ్రాంచీలోగాని తెలిసికొనవచ్చును.

ప్రకటన

నర్సారావుపేటలో మా ఆంధ్ర దిన, సచిత్రవార, భారతి పత్రికలను వారి స్వంత బాధ్యతపై అయ్యంగారు శ్రీ కె.వి. సుబ్రహ్మణ్యం గారిని శ్రీ పి. శ్రీరాము మూర్తిగారి స్థానే మా న్యూస్‌పెండరుగా 6-9-1945 నుండి నియమించినాము.

మే నే జ రు.

గంటల పంచాంగం

పార్థివ సం॥ భాద్రపద శు॥ద్వితీయ

1945 సం॥ సెప్టెంబరు 8 శనివారం

శ్రీ॥ ద్వి రా 9-28 ఉ॥ ప 9-35 వర్జ్యం సా 6-45 మొ 8-30 కు.

శు॥ తృతీయ సెప్టెంబరు 9 ఆదివారం

ఆ॥ తృ రా 11-8 మ॥ ప్ర ఉ 11-43 వర్జ్యం రా 8-31 మొ 10-17 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ భాద్రపద శు॥ద్వితీయ శనివారము

ఉత్తర విశాఖ దుస్థితి

ఉత్తర విశాఖలో తిండి కాటకపు దుస్థితి కొంత చక్కబడుచున్నట్లు కన్పించునేగాని పరిస్థితులింకను ఆందోళనకు కారణమగుచున్నవి. రాజధానికి ఒకవైపుగా విసిరివేసినట్లున్నందున అచటి క్షోభ రాజధాని నగరమందలి సర్కారునుగాని రాష్ట్రప్రజనుగాని అంతగా కలతబెట్టలేదు.

గతమాసము సమావేశమునందు క్షామోపచారసంఘం కార్యదర్శి నివేదికలో తెలిపిన సంగతులు చూడగా ఉత్తరవిశాఖ భవిష్యత్‌స్థితికి అత్యంతము భయమగుచున్నది. చీపురుపల్లి, సోంపేట, కెక్కలి, ఇచ్ఛాపురం తాలూకాలలో వర్షాభావమువలన కొన్ని వేల ఎకరాల వరినారు ఎండిపోయినది. దీనికితోడు మెట్టపంటలు చెడిపోయినవి. విత్తనంధాన్యమైనా దక్కలేదు. వ్యవసాయానికి విత్తనాలులేవు, ఎరువులులేవు, పరికరాలు లేవు. చెదురుగా లభించినా కొనగలతాహతు రైతుకులేదు. రైతులు వ్యవసాయవిముఖులై, జరుగుబాటు కోసము, కూలిమావలో వలసపోతున్నారనే వృత్తాంతము అక్కడి దుస్సహపరిస్థితులకు తార్కాణమగుచున్నది. సర్కారువారి ధాన్యసేకరణవిధానము రైతులకు రొష్టుగానున్నది.

ఈ ఆర్థిక దురవస్థకు తోడై మలేరియా, ప్రజల ఆరోగ్యమును హరించి, వారిని నిర్వీర్యులను జేసి వైచుచున్నది.

సర్కారువారు వెంటనే శ్రద్ధచేసి శారీరకముగను, ఆర్థికముగను ప్రజలకు స్వస్థతకూర్చనిచో గత సంవత్సరపు విషాదానుభవము తప్పనట్లే తోచుచున్నది.

అశక్తులై, నిస్సహాయతతోచి, దీనావస్థలో కుందుచున్నవారందరికిని సత్వర కల్గించుటే తరణోపాయము- అన్నసత్రములు దానధర్మములు అవసరమేకాని వాటి ప్రయోజనము తాత్కాలికము- స్వశక్తిచే ప్రజలను లేచి జీవికాప్రయత్నమునకు పూనుట శ్రేయస్కరము. కనుక సర్కారువారును, క్షామోపచార సంఘంవారును ఇందుకై ప్రధానముగా పాటుబడవలయును. సర్కారువారి నలన కావలసినంతపని కాలేదు. యుద్ధహేతువు చే యుద్ధకాలమున ఉపేక్షించినట్లు సైన్యోద్యానన, సిపాయీల పరాక్రమమున్నగు వ్యవహారములలో పడి సర్కారువారు యుద్ధానంతరము ఇపుడును ఉపేక్షించరనుటకు నమ్మకమైన పనిబాగులే మి యువారివలన జరుగుటలేదు. సర్కారువారు విధ్యుక్తధర్మములు పాటించునట్లు ప్రజలు ప్రయత్నించుటేగాక స్వయంకృషివలన కాగలిగినది జాగుచేయక నెరవేర్చుట అత్యంతము అవసరము.

రాట్నము నడికి నూలుతీయుట, పీచుపని మొదలైన కుటీర పరిశ్రమలే ఇపుడు శరణ్యమని సర్కారువారును, క్షామోపచార సంఘమువారును విశ్వసించి చేయుచున్న ప్రయత్నము ఇంకను పెద్ద ఎత్తున కొనసాగవలెను- అప్రాంత పరిస్థితులన్నియు సాకల్యముగ విచారించుకొని కుటీర పరిశ్రమలను ఒక పద్ధతి ప్రకారము వ్యవస్థచేసి విస్తరణరీత్యా పనిచేయవలెను- అఖిలభారత చరఖాసంఘం ఆంధ్రశాఖవారిచట చాలా ఉపకారము చేయవచ్చును. కాని సర్కారువారు తమ బాధ్యతను కాదని మిన్నకుందురని భావింపము. త్వరలోనే క్షామప్రాంతములను పునరుద్ధరింతురని యు, ఉత్తరవిశాఖను వేరు జిల్లాగా విభజించుట పరిపాలనరీత్యా ఇందుకు సౌకర్యమగునని యు విశ్వసించుచున్నాము.

నాగార్జున శిల్పపీఠము

శ్రీ నాగార్జున విజ్ఞానసమితి వారిసత్సంకల్పము చివరు తొడిగి, పుష్పించి ఫలించినది. అనుకొన్నట్లుగా శిల్పపీఠ, చిత్రశాలా స్థాపనలు జరిగినవి.

దుఃఖము తనంత తాను మిగులక శుభహేతువుగా పరిణమించునని, సర్వము శుభాంతమని, ప్రవృత్తిని, ప్రవృత్తికి వంకలు దిద్దు కళలను శుభాంతముగా తీర్చిదిద్దుమని భారతీయ సంప్రదాయం ముక్తకంఠముగ చాటుచున్నది. సౌందర్యనీమలగు నాగార్జున శిల్పకళాఖండములను తరలించుటతో ఉద్బుద్ధమైన వేదన, జాగరూకతగామారి, శిల్పపీఠస్థాపనగా పరిణమించుట శుభావహమైన విషయము. ఇందుకిందుకుగా దీక్షితులై కంకణము కట్టుకొన్న వారందరూ సర్వాంధ్రులకూ వందనీయులు.

విశిష్టమైన భారతీయ బౌద్ధకళాసంప్రదాయములలో అమరావతీ సంప్రదాయము ఒకటి. అంతేకాదు. అది అత్యుత్తమమైనదని లోకప్రశంస వెల్లడిచేయుచున్నది. జగత్‌ప్రసిద్ధమైన జావాలోని బోరోబూడూరు స్తూపకళ అమరావతీ నాగార్జునకొండల స్తూపకళననుసరించి తీర్చి దిద్దబడినదని కళాభిజ్ఞుల అభిప్రాయము. విజ్ఞానపీఠముగా, కళాపీఠముగా భూమిగా అప్రతిమాసప్రతిభను దేశదేశాంతరములకు, కాలాంతరములకు నిలిచి చాటిన నాగార్జునుని కొండకడ నాగార్జునుని పేర వెలసిన ఈ శిల్పపీఠము ఆంధ్రులలో నూతనోజ్జీవమును పుట్టించి- కళాపరముగా నవ్యోదయమును కల్పించవలెనని కోరుచున్నాము.

విఖ్యాతులయిన శిల్పాచార్యులు శ్రీ ప్రమోదకుమార చతుర్పాధ్యాయులు స్థిరముగా ఇక్కడనుండి శిష్యులను కళాసంపన్నులను చేయుటకు పూనుకొనినారనుట అమూల్యమైన విషయము.

రాబోవు ఎన్నికలు

కాంగ్రెస్ నిర్ణయించువరకు పేర్లను విచారింపరు

అలహాబాదు, సెప్టెంబరు 6: రాబోవు ఎన్నికలలో పాల్గొనుటవిషయమై కాంగ్రెసువారు అధికారరీత్యా నిర్ణయము చేయువరకు సం॥ రా॥ కాంగ్రెస్ కమిటీవారు అభ్యర్థుల పేర్లను విచారింపరు.

మూడు సంవత్సరముల యనంతరము నేడు శ్రీ పలవాల్‌గారి అధ్యక్షతను ఆనందభవనములో సమావేశమైన యు. పి. సి. సి వారు నేడీనిర్ణయము గావించిరి. పండిత జవహర్‌లాల్, రాఫీ అహమ్మద్ కిద్వాయి నరేంద్రదేవ్, సంపూర్ణానంద్, శ్రీ ప్రకాశ్ మున్నగు కమిటీసభ్యులు ఆహ్వానముపై సభకువచ్చిరి.

రాబోవు ఎన్నికల విషయమై సభవారు ఈ క్రింది సమగ్రతీర్మానము గావించిరి: ప్రభుత్వమువారు త్వరలో కేంద్ర, రాష్ట్రీయ శాసనసభలకు ఎన్నికలు జరుపునట్లు కనిపించుచున్నది. పాతబడిపోయిన 1919 సం॥పు రాజ్యాంగ విధానముపై నాధారపడియున్నట్టియు, చాల సంకుచితమగు నియోజనాధికారము ద్వారా ఎన్నుకొనబడినట్టి ప్రస్తుత కేంద్రశాసన సభను పునరుద్ధరించు యే ప్రయత్నమైనను భారతప్రజలకు అవమాన కరమని, ప్రజాప్రతినిధి ప్రభుత్వ సూత్రములకు విరుద్ధమని ఈ సంఘమువారు అభిప్రాయపడుచున్నారు. కేంద్రశాసన సభలకు, రాష్ట్రీయ శాసనసభలకు రెంటికి జరుగు ఎన్నికలు సార్వజనిక నియోజనాధికారముపై గాని, దానికి సాధ్యమైనంత దగ్గరగా నుండు నియోజనాధికారముపై గాని ఆధారపడియుండవలెను. వినప్పటికి, కొద్దికాలములో సార్వజనిక నియోజనాధికారముపై ఆధారపడు వోటర్ల పట్టికలను తయారుచేయుట కష్టమగుటచే, రాష్ట్రీయ శాసనసభల ప్రస్తుత నియోజనాధికారము కేంద్ర ఎసెంబ్లీ ఎన్నికలకు ఆధారభూతముగా నుండవలెను.

రాష్ట్రీయ శాసనసభల వోటర్ల పట్టికలు, కేంద్ర ఎసెంబ్లీ వోటర్ల పట్టిక సంపూర్ణముగా పాతబడిపోయినదను విషయము ప్రసిద్ధము. వానిలో అనేక తప్పులున్నవి. అనేకుల పేర్లు వదలివేయబడినవి. దొంగపేర్లు అనేకము చేర్చబడియున్నవి. ఈ వోటర్ల పట్టికలపై ఆధారపడు ఎన్నిక యెంతమాత్రము సముచితము కాజాలదు. ఇట్టి ఎన్నికదేశము నందలి ప్రస్తుత వాస్తవికస్థితులను ప్రతిఫలింపజేయజాలదు. కనుక ఈ పట్టికలను సంపూర్ణముగా మార్చిన వీనమైనవిగా చేయుటత్యవసరము.

కాంగ్రెసు జనసామాన్య సంస్థయగుటచే ప్రజలు యిచ్ఛయథాతథగుణముగా ప్రతిఫలింపవలెనని కోరుచున్నది. చాల సంవత్సరముల నుండి కాంగ్రెసు అక్రమ సంస్థయగుటచేతను, దానియందు సభ్యులుగా నున్నవేనకు వేలమంది చెరసాలలలో బంధింపబడియుండుటచేతను చాల మందికి వోటింగు హక్కులేకుండ పోయినది. రాజకీయ, నేరములకు క్షేపింపబడుటచేత చాల మందికి నియోజనాధికారము లేకుండ పోయినది. ఇదిగాక, కాంగ్రెసు కార్య కలాపములపై యింకను అనేక నియమనిషేధము లున్నవి. చాలమంది కాంగ్రెస్ వారులు యింకా చెరసాలలో నున్నారు. కనుక కాంగ్రెసువారు ఎన్నికలలో పాల్గొనవలెనా లేక తగినమార్పులు చేసి భవిష్యత్తుయొక్క ఆకారము నేదేని దేశముయెడుట నుంచువరకు ఎన్నికలలో పాల్గొన మానవలెనా అనువిషయమై నిర్ణయము గావింపవలసినవారు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ లేక అ. భా. కా. కమిటీయై యున్నారు. భారతదేశ భవిష్యత్తుయొక్క సంపూర్ణ ఆకృతి ముందేర్పడవలచుచున్న ప్రజాప్రతినిధి పరిషత్తుస్వరూపము దానిఅంగ నిర్మాణము దానిఅధికారములు, అందుకు సంబంధించిన సర్వ విషయములు ప్రజలెరుగుటనున్నగాని తుది నిర్ణయము గావింప వీలులేదు.

వర్కింగ్ కమిటీవారు, లేక అ. భా. కా. కమిటీవారు యిట్టి నిర్ణయము గావించువరకు, ఈ నిర్ణయానుసారము రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘ కార్యాలయమువారు ఉత్తరువులు జారీచేయువరకు ఏ పట్టణ, నగర, జిల్లా కాంగ్రెస్ సంఘములు ఎన్నికకు నిలుచు అభ్యర్థుల పేర్లను విచారింపరాదు. రాష్ట్రీయ కాంగ్రెసు సంఘ కార్యాలయమునకు యిట్టి పేర్లను సిఫారసు చేయరాదు." (అ. ప్రే.)

మహానది ప్రాజెక్టు

(స్వకీయవిలేఖరి)

ఢిల్లీ, సెప్టెంబరు 6: బరిస్సాలో మహానది ప్రాజెక్టు నొకదానిని ఆరంభించుటకు ఢిల్లీలో ఏర్పాటులు తలపెడుచున్నారు. ఇది నీటిపారుదలకే గాక తడిలేని ప్రదేశాలకు కూడా సంబంధించిన ప్రాజెక్టు. ఒరిస్సాలో 1. దామోదర నది ప్రాజెక్టు 2. పోవనది ప్రాజెక్టు -- ఇవి రెండు ఒరిస్సాలో నిర్మింపబడెను;

మధ్యప్రాచ్యంలో బ్రిటిష్‌విధానము

మార్పేమీ ఉండబోదు

లండన్, సెప్టెంబరు 6: సమీప, మధ్యప్రాచ్య బ్రిటిషు ప్రతినిధులను సమాలోచనకు రప్పించుట అనేక ఊహలకు కారణమైనది. నిన్న విదేశాంగమంత్రి ఎర్నెస్టు బెవిన్ వీరందరితోను ఆ ప్రాంతసమస్యలనుగురించి వివరంగా చర్చించెను.

వీరి చర్చా కార్యక్రమంలో పర్షియా ప్రధానాంశముగా ఉంటుందని అనుకుంటున్నారు. అక్కడనుండి బ్రిటిషు సైన్యములను ఉపసంహరించటానికి బ్రిటను ఇష్టపడటము లేదనీ, దానికిగాను కొన్ని అభ్యంతరములు తెలుపవచ్చునని అనుకుంటున్నారు. ఆదేవిధంగా ఈజిప్టుకు బ్రిటనుకు గల సంధి సవరణను, సూయజ్‌కాలువవద్దనున్న బ్రిటిషుసైన్యమును తొలగించుటకు తొందరపడవద్దని ఈజిప్టుకు నచ్చజెప్పలేనిదని హైకమీషనరుకు చెప్పెదరట. ఇరాన్‌నుగురించి విదేశకార్యాలయము ఎక్కువశ్రద్ధగూపడము లేదు.

పాలస్టయిను లిబనాన్ సమస్యలు సామ్రాజ్యరహస్యాదృష్ట్యాపరిశీలనచేస్తారు.

మెత్తంమీద పూర్వపద్ధతినే అవలంబించేటట్లున్నది. ఇపుడు జరిగేదంతా పైపూతగానే యున్నది. సామ్రాజ్యాన్యాయమెడిటరేనియనులను గురించి అట్లీతన ఉపన్యాసములో చెప్పినదానిపై వ్యాఖ్యానిస్తూ ఒక అమెరికను ఇలా అనెను. "చర్చిల్ వదలివెళ్లినదానిని అట్లీ సాగిస్తున్నాడు." (యు. ప్రె.)

అమెరికా అధిక్షేపణ

లండను, సెప్టెంబరు 6: ఆఫ్రికాఖండంలోని ఇటలీకిచెందిన కాలనీలను (వలసరాజ్యాలను, ఏమి చెయ్యాలి అనే విషయమై వచ్చే సోమవారంనాడు మిత్రరాజ్యాల విదేశాంగమంత్రులు లండనులో సమావేశమై చర్చింపనున్నారు. ఇటలీకి చెందియుండిన వలసరాజ్యాల కన్నింటికి అంతర్జాతీయ పరిపాలకవర్గము నొకదానిని ఏర్పాటుచేయవలెనని అమెరికా విదేశాంగ కార్యదర్శియగు బిర్నెస్‌గారు వాదిస్తున్నారు. మధ్యధరాసముద్ర ప్రాంతమంతయును బ్రిటిష్‌వారి ఆధిపత్యాంక్రిందనే ఉండాలని బ్రిటిష్‌వారు కోరుతున్నారు.

ఇటాలియను వలసరాజ్యాల విషయములో అమెరికా ఇంగ్లండులు ఏవిధమైన భవిష్యన్నిర్ణయములు చేస్తాయో దానిని బట్టి రష్యాతో అమెరికా ఇంగ్లాండుల వ్యవహారసంబంధములు ఇకముందు నిర్ణయమవుతాయి. మధ్యధరాసముద్ర ప్రాంతములో రష్యాకు సంబంధ ప్రమేయము లేకుండా చేసినట్లయితే, యూఎస్‌ఎలో నాయకత్వయము చేసికొన్న ఒకంబడిక పరతులను అయిరోపాఖండ తూర్పు ప్రాంతరాజ్యాలలో వర్తింపజేయుటకు రష్యామనకు తోడ్పడజాలదు. కాబట్టి రష్యాను త్రోసివేసినట్లయితే, రష్యాదొక ప్రపంచం అమెరికా యింగ్లండుల దొక ప్రపంచం అవుతుంది. ఇప్పుడున్న ప్రపంచమంతా ఒక్కటేనా? లేక రెండు భిన్నప్రపంచము లున్నవా? అనేవిషయం యిప్పుడు తేలాలి.

క్విస్లింగుకు ఇండియాలో ఉద్యోగం

జర్మనుల వాగ్దానము

ఆస్లో, సెప్టెంబరు 6: నార్వే జర్మనీ ఆక్రమణలోనున్న కాలమందు నార్వేకు ప్రధానిగా పనిచేసిన విడ్కున్ క్విస్లింగు గారు ఇప్పుడు యుద్ధాపరాధిగా నేరవిచారణ చేయబడుచున్నారు.

తాను పిచ్చివాడను కానని క్విస్లింగు తన కేసు విచారణలో తానే వాదించుచున్నాడు. నిన్నటిదినము విచారణలో అతడిట్లు చెప్పెను.

భారతదేశ మంతయును బోల్షెవిక్ ప్రభుత్వ పద్ధతిలోనికి తీసికొని రాబడునని యు, అట్టి భారతదేశములో తనకొక పెద్దపరిపాలనాధికార పదవి యొసంగబడునని యు జర్మనులు వాగ్దానం చేశారని చెప్పాడు. ఇతడు 59 సం॥ల వాడు. హిట్లరువ్రాసిన 'మీన్ కాంఫ్' (నాష్లాపు) అనే గ్రంథంలో నుంచి అనేక విషయాలు ఉదహరించి కోర్టులో గొంతెత్తి వాదించాడు. రష్యాలోని బాల్షెవిజమువేసిన దారుణకృత్యాలను వివరించి చెప్పాడు. ఉభయపక్షముల న్యాయవాదులు కోర్టులో వాదించుచుండగా క్విస్లింగు కోర్టులో ఏడ్చెను.

క్విస్లింగు తరఫున ఆయన భార్య సాక్ష్యము యిస్తుండగ నతని అతని తరఫున న్యాయవాది అన్నాడు. కాని, ఆమెను కోర్టులో క్రాసుపరీక్ష చేయడం తన కిష్టములేదని చెప్పి క్విస్లింగు చాలా విసాద భరితుడై అన్నాడు. ఆయన కిక మరణదండన విధింపబడుటకు పూర్వ జరుగుచున్న యీ న్యాయవిచారణ జరుగుచున్న సమయంలో క్విస్లింగు కోర్టులో కంటలడిపెట్టి కన్నీళ్లు చుడుచు కూచుచునే యుండెను.

క్విస్లింగుకు మరణదండన విధించుట అన్యాయము అని అతని న్యాయవాది వాదించాడు.

బొంబాయి ప్రభుత్వంపై లక్షరూ. కు దావా

రాష్ట్రకాంగ్రెస్ కమిటి నిర్ణయం

బొంబాయి, సెప్టెంబరు 6: బొంబాయి రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఇవ్వాళ నగిన్‌దాస్ మాస్టర్ అధ్యక్షతన సమావేశం ఐంది. నిషేధం తొలగిన తర్వాత జరిగిన మొదటి సమావేశం ఇదే.

రాష్ట్రకాంగ్రెసు కమిటీ తాలూకా లక్షా ఇరవైఐదు వేల రూపాయలు విలువ, చేసే ఆస్తిపాస్తులను తిరిగి అప్పచెప్పనందుకుగాను రాష్ట్ర ప్రభుత్వంపై వ్యాజ్యం వేయడానికి ఈ సమావేశంలో నిశ్చయించారు.

కమిటీ సభ్యులు 22 లో 20 మంది సమావేశానికి హాజరైనారు. భులాభాయ్ దేశాయ్ కూడా హాజరైనాడు. వంట్లో బాగుండనందువల్ల యూసుఫ్ మెహరల్లీ, ఇంకా విడుదలకానందువల్ల పురుషోత్తం త్రికందాస్ హాజరుకాలేదు.

భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపునర్నిర్మాణం విషయంలో వర్కింగ్ కమిటీకి సూచనలు చేసేనిమిత్తం నగిన్‌దాస్ మాస్టర్, ఎస్. కె. పాటిల్, పి. ఆర్. బిలీగార్లతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

సింగపూరులో భారతీయ సేన

బ్రిటిష్‌పత్రిక ఆక్షేపణ

లండను, సెప్టెంబరు 6: ఇంగ్లండులోని డెయిలీ ఎక్స్‌ప్రెస్ పత్రిక యిటీవ్రాసింది.

సింగపూరును తిరిగి ఆక్రమించుటకై ముందుగా భారతీయ పటాలములు సింగపూరులో దిగినవి. బ్రిటిషుపటాలముల రాకకై ఎదురుచూస్తున్నారు. వందల కొలది భారతీయ సైనికులు సింగపూరును జయించిన వీరులు శూరులవలె మున్ముందుగా సింగపూరులో ప్రవేశించారు. వేడుకలు ఉత్సవాలు చేసుకుంటున్నారు. కాని, సింగపూరు వీధులలో నేడు ఎక్కడచూచినా భారతీయ సైనికులే కన్పిస్తున్నారు. బ్రిటిషుసోల్జరు ఎక్కడైనా నూటికొకడుగా కన్పిస్తున్నాడు. సింగపూరు పునరాక్రమణకు భారతీయ సైనికులే పంపబడినారు. వైట్లుమార్కు పటాల మొకటి పంపదలచిరి. కాని అది ఇంకా కొన్నిగంటలకాలం అయితేనేగాని సింగపూరులో దిగదు.

సింగపూరు రక్షణకై భారతీయ సైనికులున్నూ బ్రిటిషునేలలున్నూ కలిసిపోరాడియుండగా నేడు సింగపూరు పునరాక్రమణకు భారతీయసేనమాత్ర మేపంపబడుట ఆక్షేపించదగిన విషయమై యున్నది.

హాంకాంగ్ సింగపూరులలో లూటీలు

షాంఘై, సెప్టెంబరు 6: 40 లక్షల జనాభాగల షాంఘై యింకా జపాన్‌వారి కంట్రోలులోనే ఉన్నదనీ చైనా ఆధికారులు రావడం ఎందుకు ఆలస్యమవుచున్నదో తెలియలేదని రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. షాంఘైయందు శాంతి భద్రతలు ఏర్పడటానికి మిత్ర అధికారులు నగరాన్ని తొందరగా ఆక్రమించుకొని రక్షణయివ్వడం అవసరమని వాణిజ్య ప్రముఖులు భావిస్తున్నారు. ఈ నడుమంతర పరిస్థితులను జపాన్‌వారు తమకు ఉపయుక్తంగా ఉపయోగించుకొంటున్నారు. షాంఘైలోని బ్రిటిష్ అమెరికన్ బ్యాంకీలు, వ్యాపారసంస్థలు యింకా జపాన్‌వారి క్రిందనే ఉన్నవి. జపాన్ ఆక్రమణవల్ల షాంఘైనగరం పిచ్చిగా ఏమీ నష్టపడలేదు. ఆహారపదార్థాలు సమృద్ధిగనే యున్నవి. కాని వాటి ధరలు మాత్రం చాలా యెక్కువ. ఒక సిగరెటు పెట్టెకు 30 వేల డాలర్లు, ఒక మారు భోజనానికి లక్షడాలర్లు యివ్వవలసి యున్నది.

బ్రిటిషు కాలనీయగు హాంకాంగ్‌లో విశేషంగా లూటీలుజరిగి తినటకు అన్నము కట్టుటకు బట్టులులేని దుర్భరస్థితిలో ప్రజలు ఉన్నారు. బ్రిటిషువారు చినిగిపోయిన చొక్కాలు ధరించియున్నారు. వారికి కాళ్లకు బూట్సులుకూడా లేవు.

సింగపూరులో పలుస్థలాలలో లూటీలు జరిగాయని తెలుస్తున్నది. లూటీచేసే వారికి మరణశిక్ష విధించవలసునని మిత్ర అధికారులు నిన్న హెచ్చరించారు.

చియాంగు కుమారునికి ఉద్యోగము

చుంకింగ్, సెప్టెంబరు 6: ఛాంగ్‌కైషేక్ జ్యేష్ఠ కుమారుడు చియాంగ్ జోసెఫ్ విదేశ వ్యవహారాల కమిషనరుగా యునానాన్ ప్రభుత్వం నియమించినది.

చైనా జాతీయప్రభుత్వం యిటీవల మంచూరియాలో గవర్నరుల పేర్లను ప్రకటించి మంచూరియాకు ఒక కొన్సిలును కూడా ఏర్పాటుచేసింది. జనరల్ సంగ్‌షీ యీ కొన్సిలు అధ్యక్షుడిగా నుండును.

(రాయిటరు)

సతారా విపరీత పరిస్థితులు

(1 వ పేజీ తరువాయి)

నుంచి ధాన్యము వసూలుచేశారు. అందువల్ల ప్రజలకు మనస్తాపము కలిగింది. ప్రభుత్వపై పోయినారు. గ్రామాల మీద సమష్టిగా జుల్మానాలు వేశారు. ఆజుల్మానాలు నాజీ పద్ధతులతో వసూలుచేశారు. ఇందువల్ల జిల్లాలో అంతా భయభ్రాంతము అయిపోయింది. స్థితిగతులను అన్నిటిని సరిఅయిన దృక్పథములో తెలుసుకోడానికి ఈ పూర్వరంగము అంతా గమనించవలసి ఉంది.

కాంగ్రెసు ప్రచారకులు ప్రచ్ఛన్నముగా ఉండిపోయినారు. ఈ మహాభయంకరస్థితిని ఎదుర్కొనడానికి ప్రయత్నాలు సాగించినారు. సాంఘిక న్యాయాన్ని సంఘ సంస్కారాన్ని స్థాపించడానికి ఆరంభించినారు. ఇందుకోసము వారు అప్పుడప్పుడు కాంగ్రెసు అహింసా సిద్ధాంతానికి విరుద్ధముగా ప్రవర్తించడమున్నూ జరిగింది. అయితే ఈనాటి పరిస్థితులు ఏర్పడడానికి ముఖ్యకారకులు గవర్నమెంటువారు.

పోలీసు భయము - దౌర్జన్యము దీనికి మూలకారణము. దానిని పోగొట్టేట్లయితే స్థితిగతులు తక్షణము మామూలు స్థితికి వస్తవి. అదనపు పోలీసులను మిలిటరీనీ రద్దుచేసి తీరవలెను. సమష్టిగా జుల్మానాలు వేయడము జుల్మానాలు వసూలు చేయడము వంటనే రద్దుఅయిపోవలెను. ప్రజాప్రతినిధులను నమ్మవలెను. వారి అనుమతితో వారి సహకారముతో జిల్లా పరిపాలనము జరగవలెను. ఇట్లా చేసేట్లయితే మామూలు పరిస్థితులు తక్షణము ఏర్పడుతవని కాంగ్రెసు కమిటివారు అభిప్రాయపడుతున్నారు.

కాంగ్రెసుసంస్థమీద నిషేధాజ్ఞ పోయినందువల్ల ఇప్పుడు కాంగ్రెసు బహిరంగముగా పనిచేయవచ్చును కాబట్టిన్నీ శాసనోల్లంఘనము నిలిపివేయడము అయింది కాబట్టిన్నీ కాంగ్రెసు ప్రచారకులందరున్నూ శాంతియుతముగా క్రమముగా వారు చేయవలసిన పనిని చేయవలసిందిగా విన్నవిస్తున్నాము. భయభ్రాంతులైపోయిన ప్రజలకు అండగా నిలిచి వారికి అన్నివిధాలా సేవచేయడము కాంగ్రెసు ప్రచారకుల విధ్యుక్తము.

గవర్నమెంటు ఇప్పుడు అవలంబిస్తున్న పద్ధతి కోపహేతువయినప్పటికిన్నీ కాంగ్రెసు ప్రచారకులు నిగ్రహముతోనూ సహనముతోనూ పనిచేసి కాంగ్రెసు సంస్థను శక్తిమంతము చేయవలెను. అన్ని న్యాయసదస్తులతోనూ శాంతియుతముగా నిరపేక్ష ప్రజాపీడనాన్ని తొలగించడానికి నిరంతరము పాటుపడవలెను."

శంకరరావుదేవు విజ్ఞాపనము

పూనా, సెప్టెంబరు 6: కాంగ్రెసు వర్కింగ్ కమిటి సభ్యుడు శంకరరావు దేవు సతారాజిల్లా స్థితిగతుల సందర్భములో చేసిన ప్రకటనము.

"దేశమంతటా కాంగ్రెసుమీద నిషేధాజ్ఞ పోయింది. కాంగ్రెసువారిని జయిళ్లలోనుంచి విడుదల చేస్తున్నారు. పౌరసత్యాగ్రహులు వచ్చి మామూలు పరిస్థితులు ఏర్పడుతవని ప్రజలు విశ్వసిస్తున్నారు. ఇటువంటి సమయములో ఒక్క సతారా జిల్లామాత్రము ఏకాకిగా పోలీసు రాజ్యాన్ని అనుభవిస్తూ ఉంది. ప్రతిరోజు ప్రజలు అరెస్టు అవుతున్నారు. విచారణ లేకుండానే నిర్బంధములో ఉండి పోతున్నారు. శాంతియుతమైన సేవాదళము మొదలైన సంస్థలు నిషిద్ధసంఘాలు అయిపోతున్నవి. ఒక న్యాయమూ క్రమమూ లేకుండా రాజీనామాలు వేయడము వసూలుచేస్తున్నారు. జిల్లా అంతా దారుణ సంత్రాసస్థితి వ్యాపించి పోయింది.

బొంబాయి జిల్లాపోలీసులున్నూ పదిహేను వందలమంది సాయుధ సైనికోద్యోగులున్నూ దివారాత్రములూ నిరంతరాయముగా సతారాజిల్లా అంతా గస్తీ చేస్తున్నారు.

పోలీసువారి శస్త్రాలలో రెండే ఆయుధాలు ఉన్నవి. ఒకటి శిక్షించడము రెండు భయభ్రాంతులను చేయడము. దీనిని సమర్థించడానికి బొంబాయి గవర్నమెంటువారు ఒక నూతన ప్రకటన ప్రచారము ఆరంభించారు. ఇందువల్ల ఎవరున్నూ మోసపోరు.

నిరాయుధులుగానూ అసంపీడ్యులుగానూ ఉన్నప్పటికిన్నీ ప్రజల నిగ్రహానికి మనము మెచ్చుకొనవలెను. ఈ నిగ్రహము అంతా సర్వత్రా అహింసాత్మకముగా జరగలేదు. అందుకు విచారపడుతున్నాను. అహింసాయుతముగా ఉంటేనే నిజమయిన స్వాతంత్ర్యము వస్తుందని విశ్వసిస్తున్నాను. కాంగ్రెసు కార్యక్రమానికి అహింసా పద్ధతే కవచము.

ప్రజలు అహింసాయుతముగా లేరనే సాకుతో బ్రాయలేని విదేశీయ ప్రభుత్వము, సర్వజన్యపద్ధతిన బలపడ్డ తిరుగుబాటు ప్రభుత్వము, ప్రజలను బలిని పీడించరాదు నేను ఒప్పను. అంతేకాదు. మూలా కొంతమందిని అహింసాపథులనే మరికొంతమందిని హింసాపరులని స్థూలంగా యిలా చెప్పడానికిన్నీ ఒప్పను. ప్రభుత్వాన్ని గ్రహించడానికి ప్రజలు అహింసాయుతముగా ఉండవలెనని కోరేట్లయితే ఆప్రభుత్వము ప్రజాస్వామిక పద్ధతిన ప్రజలవిషయములో ప్రమేయము పెట్టుకోవలెను. వారి అసంతృప్తిని నిగ్రహాన్ని అహింసాత్మకముగా చెప్పుకోడానికి పౌరసత్యాగ్రహులు ప్రజలకు ఉండవలెను.

కాల్పులను మానివేయవలసిందని ఇదివరకే నేను గవర్నమెంటుకు విన్నవించుకొన్నాను. మామూలు పరిస్థితులు వచ్చేట్లు చేయవలెనన్నాను. ఈ సమస్యను పరిష్కారము చేయడానికి రెండుపద్ధతులు ఉన్నవి. ప్రజలుచేసిన దౌర్జన్యములను అన్నిటినీ గవర్నమెంటువారు విచారణ చేయదలచుకొన్నట్లయితే 1942 సంఘటనలను అన్నిటినీ నిస్పాక్షికన్యాయ విచారణసంఘము యెదుట గవర్నమెంటు పెట్టవలెను. ఆవిషయములో వారే మొట్టమొదటి అపరాధులు. అందుకు ఆన్యాయ విచారణసంఘమువారి యెదుట కాంగ్రెసువారు హాజరుఅవుతారు. వారుచెప్పే నిర్ణయానికి బద్ధులు అవుతారు. ఇందుకు గవర్నమెంటుకు సిద్ధముగాఉందా అన్ని ప్రశ్నిస్తూ ఉన్నాను. అట్లా లేకపోయేట్లయితే ఈ నేరారోపణలన్నీ మానివేసి పౌరసత్వహక్కులను కలగచేయవలెను. బాధ్యతతో పరిపాలనము చేయవలెను. ఆవిధముగానో ఆవిధముగానో నిర్ణయము చేయకపోయేట్లయితే ఈ విషవక్రమము మొక్క పోకుండా పెరగుతూనే ఉంటుంది.

మదరాసులో పారిశ్రామిక విద్యాశాల

(స్వకీయవిలేఖరి)

ఢిల్లీ, సెప్టెంబరు 6: యంత్రాగార పరిశ్రమలకు సంబంధించిన పెద్ద తరగతి విద్యాశాలలను ఇండియా మొత్తం మీద నాలుగు ఏర్పాటు చేయవలెనని, యస్. ఆర్. సర్కారు కమిటీవారు నియమించిన సబుకమిటీ సూచించియుండెను. అమెరికాలోని మాసాచూటాలో ఉన్న పారిశ్రామిక విద్యాశిక్షణశాలవంటి విద్యాశాలలు ఏర్పాటు చేయుటమేలు. ఇండియాలో తూర్పు ప్రాంతంలో ఒకటి, పశ్చిమ ప్రాంతంలో ఒకటి దక్షిణప్రాంతంలో ఒకటి, ఉత్తరప్రాంతంలో ఒకటి ఏర్పాటుచేయబడును. కలకత్తాలోను, మద్రాసులోను, బొంబాయిలోను అట్టి విద్యాశిక్షణ సంస్థలు ఏర్పాటు చేయబడును. ఉత్తరప్రాంతంలో ఏర్పాటు కావలసిన విద్యాశాల లాహోరులో ఉండవలెనని కొందరు కాన్పూరులో ఉండవలెనని మరికొందరు ఢిల్లీలో ఉండవలెనని తదితరులు అంటున్నారు, సర్కారుగారు ఇంగ్లాండునుంచి "ఇండియాకు తిరిగివచ్చిన తర్వాత కమిటీమీటింగు జరిగినప్పుడు ఆ విషయమై నిర్ణయింపబడును.

రైలు చార్జీలు పెంచడానికి ఆలోచనలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6: 1946 ఏప్రిల్ మాసంనుంచీ రైలు చార్జీలను నూటికి 10 వంతులు పెంచడానికి రైల్వేలవారు ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. యుద్ధ

కావలెను

40-60 హార్సు పవరు గల కోల్డు స్టోరేజు ఆయిల్ యింజను, 14-16 హార్సు పవరు పోర్టబుల్ బాయిలర్ ఇంజను కావలయును. వాటి ధరలు వివరములతో వెంటనే యీక్రింది అడ్రెసుకు తెల్పేది.

శ్రీ వెంకటేశ్వర మెల్లింగు అండ్ ఆయిల్ మిల్సు, నంద్యాల.

టెండరు

ఏలూరు మునిసిపాలిటి, ఏలూరు

నిమ్మిరి ఒంపెడ్డు చెత్త బండ్లను జల్లలతోసహా సప్లయిచేయుటకు ఏలూరు మునిసిపల్ కమీషనరుగారిచే 11-9-45 తేదీ వరకు సీలువేసిన టెండర్లు తీసికొనబడును. ఒక్కొక టెండరు నోటీసు లేదా ఫారము కు రు 1/- చెల్లించి మునిసిపల్ ఆఫీసులో మరిన్ని వివరములు తెలిసికొనవచ్చును.

మునిసిపల్ ఆఫీసు, ఏలూరు. 2-9-45. } ఎన్. అంకన్న, కమీషనరు.

ప్రకటన

కృష్ణాజిల్లా, బెజవాడ కాపురస్తులున్నూ, మాకంపెనీలో నెం. 6760 రు గల పట్టాదారున్నూ అగు బోనేపూడి వెంకట సుబ్బయ్యగారు తమ కొనగబడిన పై పట్టా ఎచ్చటనో పోయినదనియూ, డూప్లికేట్ పట్టా నొసగవలసినదనియూ కోరియుండిరి.

కాబట్టి, ఈ తేదీలగాయతు నెలదినముల లోగా యీ పట్టావిషయమై ఎవరికైనా అభ్యంతరములున్నయెడల మాకు తెలియపర్చ వలెను. లేనియెడల, వారికి డూప్లికేట్ పట్టా జారీచేయబడును. ఇట్లు,

బందరు 3-9-45 } భూర్జటి సుబ్రహ్మణ్యం, కార్యదర్శి,

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

JUST READY

S. S. L. C. 1946 Examination

SANSKRIT—ENGLISH NOTES

Price Rs. 2-8.

by R. S. Venkatarama Sastri, M.A.

Copies can be had of the publishers

Messrs, Chinthamani Book Co, BOOK-SELLERS & PUBLISHERS, 368, ESPLANADE, MADRAS.

ప్రతి తల్లియును ఉడ్‌వర్డ్స్ గ్రైప్‌వాటరు యొక్క శ్రేష్ఠమైన గుణమును ఎరుగుదురు అది బిడ్డలను కాపాడుచున్నది

WOODWARD'S GRIPE WATER

keeps baby well

"పొట్టలో పోరాడు" గుర్తుగలదే అసలైన వుడ్‌వర్డ్స్ గ్రైప్‌వాటర్. దాన్ది తమ బిడ్డల పేరుం కొరకై తల్లులు దీనిని వాగ్రహించవలెను.

I-WW108-111 TEL W. WOODWARD LTD. LONDON, ENGLAND

చీము పట్టకుండ చెడురక్తమును పోగొట్టుకొనుడు

జాంబక్ మంచి క్రిమి సంహారిణి

గాయమును అశ్రద్ధచేయుచో అది విషమెక్కి గంటలకొలది బాధించును. మీకాట్లను, పుళ్లను జాంబక్ అయింట్‌మెంటుతో నివారించుకొనవచ్చును. జాంబక్ నూనె మీ వరములలోనికి యింకి బాగునట్లే ఉపశమింపజేసి, చాపు తెగ్గించి పుండ్లయందలి కల్మష పదార్థములను శుభ్రపర్చును. జాంబక్ మచ్చ లేకుండా మానును.

మంచులవర్తక లందరు అమ్ముదురు.

ఏజెంట్లు:—

మెసర్సు దాదా అండ్ కో., లిమిటెడ్., మద్రాసు.

ZAM-BUK

ఎల్లప్పుడు జాంబక్ వాడుడు. జంతువులక్రొవ్వు లేదు.

వేలము ప్రకటన

హైకోర్టు, మద్రాసు

సి.యస్. నెం 201 of 1944.

పై కేసులో డిక్రి ననుసరించి మదరాసు పాతవాకిలపేట ఇస్ట్రిక్టు సుబ్రాయలునాయుని పీధి 3-వ నెంబరుగల మిద్దెటిల్లును అందు కనుబంధ మగు స్థలమును హైకోర్టు ఆఫీసులో రెఫరీ వారి వలన యీ 1945-వ సం॥ సెప్టెంబరునెల 11-వ తేదీ మంగళవారం సాయంత్రం 4-30 గంటలకు పదరు యింటివద్ద బహిరంగ యాలమున విక్రయింపబడును.

మూలదస్తవేజులను పదరు ఆఫీసులో రెఫరీగారి ఆఫీసులో పరీక్ష చేసుకొనవచ్చును. విక్రయ ప్రార్థనా మేమను కాపీలు పై ఆఫీసులో రెఫరీగారి ఆఫీసులో గాని యీ క్రింది ఆఫీసులో గాని ఉచితముగ పొందవచ్చును.

నెం 6, అడ్వొకేట్ల చేంబరు, హైకోర్టు, మద్రాసు. | పి. వీరరాఘవులు, వారుల అడ్వొకేటు.

ప్రకటన

నెల్లూరుజిల్లాబోర్డు, నెల్లూరు

ఇందువల్ల యావన్మందికి తెలియజేయనగా, కోవూరు నాస్తవ్యులు కీర్తిశేషులైన సన్నపురెడ్డి శేషురెడ్డిగారు తేదీ 22-11-1939 ది వ్రాసిన వీలునామావల్ల నెల్లూరుజిల్లాబోర్డుకు సంక్రమించి నెల్లూరు జిల్లాబోర్డువారి స్వాధీనంలోవుండు భూములను విక్రయించుటకు నెల్లూరుజిల్లా కోర్టు వారు 1945 సంవత్సరపు ఓ. పి. నెం 9 రులోయు తర్వు యిచ్చినందున 1945 సం॥ సెప్టెంబరునెల తే 17 ది మలుమూడి గ్రామములోని భూములను, తే. 19-9-1945 ది కోవూరుగ్రామములోని భూములను పదరు గ్రామముల చావడీలవద్ద బహిరంగముగా యాలంద్వారా విక్రయించబడును. పదరు యాలములలో పాటలుపెట్ట నుద్దేశించువారు పదరు భూములయొక్క వివరములను యాలం మరతులును నెల్లూరుజిల్లాబోర్డు ఆఫీసునుండి స్వయముగాగాని లేక వ్రాతమూలముగా గాని తెలుసుకొనవచ్చును.

District Board office. Nellore. Dated 29—8—1945. | (Sd.) P. Govindu Reddy, *President.*

"మనకు కాంగ్రెసే పెద్ద దిక్కు"

సన్మానసభలో పుద్దూరి అన్నపూర్ణయ్యగారి ఉద్ఘాటన

మదరాసు, సెప్టెంబరు 7: "భీష్మాచార్యుడు దేశద్రోహి అయితే బోసుకూడా దేశద్రోహి కావచ్చు. అదని అనుంటిన దేశాభిమానానికి అందరు జోహారుచేయవలసిందే. కాంగ్రెసును ముందుకు తోయడమే ఫార్వర్డ్‌బ్లాకు సంకల్పం. ఆగస్టుతీర్మానంవల్ల కాంగ్రెసు ప్రజాసామాన్యం మరచుయుంది. ప్రజలందరిలో స్వాతంత్ర్యవాంఛ చెలరేగింది. ఇంక కాంగ్రెసే పెద్ద దిక్కని అందరు అందుచేరి బలపరచాలి." అని ఫార్వర్డ్‌బ్లాకు కార్యదర్శి నాయకులుగా నుండి జెయిలుకు పోయిన రాజమున్నారుచెట్టి. అన్నపూర్ణయ్యగార్లు నిన్న సన్మానసభలో ప్రసంగించుచు నుడివిరి.

నిరాపురం యువరాజాగారు కాంగ్రెసులో చేరి, నిన్నటినభకు హాజరయి యీ త్యాగులకు హృదయపూర్వకమగు స్వాగతమొసంగుచు ప్రసంగించారు.

ఆంధ్రకాంగ్రెసు సంఘం యాజమాన్యమున, విడుదలై వచ్చిన డిటినూలను శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్య, జి. రాజమన్నారు చెట్టి, వి. ఆర్. చిత్రె, ఎం. ఎం. లక్ష్మీపతిగార్లకు నిన్న సాయంకాలం మహాజన సభామందిరమున సన్మానమొసంగబడెను. శ్రీ గద్దె రంగయ్యనాయుడుగారు అధ్యక్షత వహించి, వారికి స్వాగతమొసంగుచు, బ్రిటిషు ప్రభుత్వం నానుపామంతరుకు, కైదిపోలంతో పిరికిది కనుక అసమానాలపైనే అందరిని అరెస్టుచేసి, ఏండ్ల తరబడి నిర్బంధంలో నుంచినదని రంగయ్యనాయుడుగా రన్నారు.

వి. రంగాచారిగారు స్వాగతమొసంగుచు అన్నపూర్ణయ్యగారు శ్రీ రామచంద్రమూర్తి 14 వర్షములు వనవాసం చేసినట్లు యించుమించు అంతకాలం జెయిలులో గడిపిరనియు, మొట్టమొదట జెయిలుకిపోయి, ఆఖరుకి విడుదలై చాల కష్టాలు పడిరనియు, అట్టి దేశసేవకులు మహాజన సభకు రావడంవల్ల సభ పావనమయిందనియు చెప్పిరి.

కె. సుబ్రహ్మణ్యం, ఊటకూరి నరసింహారావుగార్లు అతిథుల ప్రశంసించిన సదస్సు వారు నల్లురు కృతజ్ఞతా తెల్పుచు ప్రత్యుత్తరమొసంగిరి.

జి. రాజమన్నారు చెట్టిగారు, తాము విడుదలయినా అల్లిపురం జెయిలులో చెప్పరాని కష్టాలు పడుచున్న రాజకీయ ఖైదీలగూర్చి కడువిచారంగా నుండనిరి. తాను ఫార్వర్డుబ్లాకు జాయింటు కార్యదర్శిగానుండి జెయిలుకి పోతిననియు ఆగస్టుతీర్మానంవలన కాంగ్రెసు సామాన్య జనులందరికి వ్యాపించిందనియు, యింక ఫార్వర్డుబ్లాకుండ నవసరం లేదనియు చెప్పిరి.

జెయిలులో అన్నపూర్ణయ్యగారు అందరికన్న ముందు చేరినవారు కనుక తమ కందరికి పెద్దవారు ప్రెసిడెంటుగను డిటెంషను కాంపు మేయరుగ నెంచుచుంటిమనియు చిత్రగారు వివిధ కళలు నేర్చిన వారగుటచే తమకు ఉత్సాహం కలిగించే వారనియు తెలిపిరి.

ఎం. ఎం. లక్ష్మీపతిగారు, తాను తెలుగువాడయినా మదరాసులోనుండి అరవమే నేర్చినందున అరవంలో మాట్లాడతానని కమ్యూనిష్టులు జస్టిసుపార్టీ కన్న కాంగ్రెసుకి అన్యాయం చేసిరనియు, కాంగ్రెసువారినిగూర్చి నానా అబద్ధాలు పోలీసువారికి తెలిసిరనియు వారితో మాత్రం తమకెంత మాత్రం పొస్తుకుదరదనియు చెప్పిరి. తాను పెగోలుపై వచ్చి వివాహం చేసుకున్నపుడు, కాంగ్రెసు సోషలిష్టుపార్టీ వారికి విడుదలే యుండదనే భావంతో విడుదలంతా జెక్కిరించేరనియు, యిప్పటికి విడుదలయినా తిరిగి పోవలసివస్తే తయారనియు చెప్పిరి.

వి. ఆర్. చిత్రగారు సన్మానానికి కృతజ్ఞత తెల్పుచు, అన్నపూర్ణయ్య వంటి నాయకులతో జెయిలులో నుండే దేశసేవార్హత తమకేమి లేకపోయినా, దేశ సంపదభివృద్ధికి ఒక పరిశ్రమ స్థాపించినందుకు ప్రభుత్వంవారు జెయిలులో పడేశారనియు, యీ 33 నెలల అనభవంవలన తమకు మంచి ఉత్సాహం కలిగిందే గాని నష్టం లేదనియు చెప్పిరి. (వీరు చిత్రకళాశాల సైకు ప్రిన్సిపాలుగా నుండిరి. కాంగ్రెసు మంత్రివర్గం వున్నపుడు జపానులో పరిశ్రమలు నేర్చుకొన వెళియుండిరి.)

అన్నపూర్ణయ్యగారు

అన్నపూర్ణయ్యగారు తమ జెయిలు అనభవాలు తెల్పుచు జోతిషం నమ్మకంతో 1946 నవంబరు వరకు విడుదల కాదనుకొన్న తమ మిత్రులకు యిపుడే విడుదలవడం ఆశ్చర్యం కలిగించిందనిరి. అల్లిపురం జెయిలులో "జేబళాపులను పైస్థమముద్రలతో" బాధపడుచున్న అజ్ఞాత వీరులను మరచిపోరాదనియు, స్వాతంత్ర్య సౌధానికి వారు పునాది రాళ్లవంటి వారనియు, యింకా ఎక్కువ దేశసేవ చేయవలసిన అవసరం నుర్తించే నేడీ సన్మానం స్వీకరిస్తున్నామని తెలిపిరి.

బోసుగారి లేఖ

"సుబాసు బోసుగారిలో మహోజ్వల స్వాతంత్ర్య దీప్తులకలదు. అతను 1941 జనవరి 19 వ తేదీన వ్రాసినలేఖ జెయిలులో 23 వ తేదీ అందింది. అందు తన కార్యం సిద్ధించలేదు కాని తిరిగి జెయిలుకి పోవలసియుంటుందని, జపాను వ్రాయకపోదని అందు రాసిరి. 26 వ తేదీనే అంతర్ధానం అయినారని పత్రికలలో చదివేసరికి అతని లేఖ అర్థమయినది. పోలీసువారాపే! తీసుకున్నారు. అటువంటి నాయకుడు ఆత్మరాజ్యాల కూటంతో చేరేవనే పరికి నాకు చాల బాధకలిగింది. నా కర్తవ్యంగూర్చి ఆలోచించి చాల మనోవ్యథ పడితిని. భారతయుద్ధంలో అర్జునిని స్థితిలో నున్నాను. అర్జునుడు తన గురువులైన ద్రోణ భీష్మాచార్యులను చంపవలసివచ్చెను. అట్లే బోసుని యెదిరించవలసివచ్చెను. ఫార్వర్డ్‌బ్లాకు సభ్యత్వానికి రాజీనామాని చ్చేను. జెయిలులో నుండి రాజీనామానిస్తే, విడదల ఆశించి యిచ్చినటకుంటారు. అదో చిక్కు. అయినా నాధర్మం నేనే నిర్ణయించుకొని, రాజీనామా అధికారులద్వారా పంపి, మనశ్శాంతి పొందేను. కాని బోసుగారి దేశభక్తి విషయంలో ఎవ్వరికి ఎట్టి సందేహం వుండరాదు. అతన్ని దేశద్రోహి అని కొందరు మిత్రులంటున్నారు. భీష్ముడు ద్రోహి అయితే బోసుకూడ ద్రోహి అవుతాడు; భీష్మాచార్యుని ఎవ్వరయినా ద్రోహి అనగలరా? బోసు చనిపోయినా శాశ్వత కీర్తి కాయుడు. ఆ చంద్రతారార్కం వెలుగుతాడు. అలనికి మనిషూనే ప్రయత్నం చేసేవారికిచేతులుకాలుతాయి" అని చెప్పిరి.

ఆగస్టు తీర్మానంగూర్చి ప్రసంగిస్తు, ప్రజలే నాయకులుగా ప్రవర్తించవలసిన స్థితి అపుడు కలిగిందనీ ప్రజలు తమ ఆగ్రహం బాగా వ్యక్తపరచేరని తెలిపిరి. ఇతర పార్టీలెన్నివున్నా మంచో చెడ్డో కాంగ్రెసే పెద్ద దిక్కు అని అందరు అందుచేరి, కాంగ్రెసుని ముందుకి తీసుకురావాలి. కాంగ్రెసు కార్యవిధానం నిర్ణయించేవరకు ప్రతివారు తమ అభిప్రాయాలు చెప్పి గెలువ ప్రయత్నించవచ్చును. కాని కాంగ్రెసు నిర్ణయం జరిపినాక అందరు దానికి బద్ధులై యుండాలి. స్వాతంత్ర్యం సంపాదించేవరకు కాంగ్రెసుని అందరు బలపరచాలనిరి. పిఠాపురం యువరాజుకు స్వాగతం చెపుతూ, యీ త్యాగాలన్ని సర్దించిదే వారు వచ్చేరని నమ్ముచున్నాననిరి. ప్రకాశంగారి జమీందారీబిల్లు సంగతి తెలిపినాక జమీందారులు కాంగ్రెసులో చేరుతున్నారు గనుక వారి సంస్థానంలో రైతులకు చిక్కులుండవనిరి. యువజనుల భావాలు దేశనాయకులలో ప్రతిఫలించునంతకాలం నాయకత్వములో లోపముండదు కనుక, నాయకులును, అనుచరులు కలసి కాంగ్రెసును బలపరచి, స్వాతంత్ర్య గమ్యస్థానం చేరాలని హెచ్చరించిరి.

అధ్యక్షుని ముగింపు మాటలతో సభ ముగిసెను.

స్వర్గీయ సుభాస్‌బోస్

గోవిందపట్లె, బ్రాహ్మణతర్ల, వాలాజాపేట, పేరాల, చల్లపల్లి, చిత్తూరు, తాడేపల్లిగూడెం, చేరుకుమిల్లి, గోవాడ, కల్లూరు, ముదునూరు, సత్తి, విశాఖపట్నం, మార్కాపురంవగైరా పలుచోట్ల సుభాస్‌బోసు సంస్మరణ సభలు జరిగినట్లు వార్తలు చేరినవి.

'శరత్‌బోసుమున్నగువారిని విడుదల చేయుడు'

బ్రిటిషు మంత్రులకు బెంగాల్ నాయకుల విజ్ఞప్తి

కలకత్తా, సెప్టెంబరు 6: 'బెంగాల్ ప్రజానాయకుడగు శ్రీ శరచ్చంద్రబోసుగారిని, తక్కిన రాజకీయ ఖైదీలందరిని వెంటనే విడుదలచేయవలసినదని' కోరుతూ కేబినెటువార్తను చాలమంది బెంగాల్ నాయకులు బ్రిటిషుప్రధాని అట్లీ ఇండియామంత్రి లార్డుపెథిక్ లారెన్సు ఇంకా పలువురు బ్రిటిషుమంత్రులకు పంపియున్నారు.

ఈ కేబినెటువార్తలో దిగువ పేర్కొనబడినవారు సంతకములు చేసియున్నారు: బెంగాల్ ఎసెంబ్లీ స్పీకరు సయ్యద్ నషీరాలీ; బెంగాల్ కౌన్సిలు అధ్యక్షుడు సర్ బి. పి. సింగ్‌రాయ్; మాజీ బెంగాల్ ప్రధాని ఏ. కే. ఫజ్లుల్‌హక్; కలకత్తా మేయరు శ్రీ జి. ఎస్ ఝుంఝున్; అ. భా. హిందూమహాసభాధ్యక్షులుశ్యామప్రసాద్ ముఖర్జీ; ఇండియన్ మెడికల్ కౌన్సిలు అధ్యక్షుడు డా॥ బి. సి. రాయ్; కేంద్ర ఎసెంబ్లీ డెప్యుటీ ప్రెసిడెంటు శ్రీ అగ్రల చంద్రదత్త. (అ. ప్రె.)

స్వతంత్ర భారతసేనని ధి

బొంబాయి, సెప్టెంబరు 5: 'స్వతంత్ర భారతసేనలోని మరాఠా సైనికులు కేసులు బహిరంగపరచుదురన్నదు, కాంగ్రెసుపక్షాన బొంబాయి మరాఠా సేనలో పార్టీ న్యాయవాదులు చెప్పుతున్నారు. 'స్వతంత్ర భారత సేనా సంఘం మొదటి స్థాపింపబడినది. దెబ్బుతగిలా కొంత పోగైనది,

శ్రీనాగార్జునశిల్పపీఠం

ప్రమోదకుమారచటర్జీగారి సంకల్పం

(ఆంధ్రపత్రిక ప్రత్యేకవిలేఖరి)

మాచర్ల సెప్టెంబరు 4: "ఈ నాగార్జున శిల్పపీఠస్థాపనకు అయిదు సంవత్సరాల వరకే కాక జీవిత సర్వస్వంతము మాచెర్లలో ఉంటా"నని ప్రధానాచార్య శ్రీ ప్రమోదకుమార చటోపాధ్యాయగారు ఆంధ్రపత్రిక విలేఖరితో చెప్పారు.

కోలచెన్న రామకోటేశ్వరరావుగారి త్రివేణీపత్రికయే నన్నిచటకు తెచ్చినది; అంధ్రులే విధముగా ఈ పీఠమునకు సహాయము చేస్తారో చూడవలసిన పరీక్షా సమయమిది యని హెచ్చరిస్తూ వారిలా చెప్పారు.

ఈ పీఠం స్థాపించిన తర్వాత సర్కారువారు ఈ నాగార్జునకొండ స్తూపములను కొండనుండి కదలించరాదని నా దృఢాభిప్రాయము- సర్కారువారు మాచర్లనుంచి కొండవరకు రెండులక్షల ఖర్చుచేసి రోడ్డు వేయనున్నారని విని మిక్కిలి సంతోషించాను - ఈ పీఠం తప్పక దేశ ప్రతిష్ఠలు పొందునని తలచుచున్నాను.

బెంగాల్-అస్సాం రైల్వే

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5: బెంగాల్ అస్సాం రైల్వేను రైల్వేసరిపాలకవర్గమూ, అమెరికా అధికారులూకలిసి ప్రస్తుతం నడుపుకున్నారు. క్రిస్మస్‌లోగా అమెరికన్లు ఈరైల్వేమీద తమకుగల అధికారాన్ని వదులుకుంటారని తెలుస్తోంది. ఈ ప్రదేశాలకు అమెరికానుంచీ దిగుమతిచేసిన రైలుబళ్లను ఏం చెయ్యాలి అనేవిషయమై భారత యుద్ధశాఖవారును అమెరికన్ అధికారులును తీవ్రంగా ఆలోచిస్తున్నారు. ఉత్తర అస్సాంలోనూ బర్మాసరిహద్దుల దగ్గరా కొత్తగా వేసిన రైల్వేలైన్లకును, ఈరైలుబళ్లను దిగుమతి చేయించడానికిన్నీ, అయిన వ్యయమంతా భారతప్రభుత్వమే భరించింది.

దిగుమతి చేయించిన ఈరైలుబళ్లలో కొన్ని ఇదివరకే బర్మాకు పంపబడినై, మిగిలినవాటిని చైనాకో మలయాకో ఇచ్చివేయవచ్చును; ఈ రెండు దేశాలలోను రైలుబళ్లు జరూరుగా అవసరము.

ఖరీదుబిపరీతంగా చెప్పకపోతే వీటిలో కొన్నిటిని రైల్వేబోర్డువారే తీసుకోవచ్చును. భారతదేశానికి ప్రస్తుతం రైలుబళ్ల కొరతలేదట; ఉన్న స్టాకులోనే యథాప్రకారం రైళ్లు నడప వీలగునట. రైల్వే పరిస్థితులన్నీ కుదుటపడటానికి మొత్తమీద ఇంకో ఏడాది పట్టవచ్చును.

బెంగాల్ అస్సాం రైల్వేలో అమెరికన్లు పనిచేస్తున్న భాగాలలో 250 గెజెటెడ్ ఆఫీసర్లు అదనంగా నియమింపబడ్డారు. ప్రతి రైలుబండిలోనూ గార్డుతో ఇంకొక ఉద్యోగి ఉంటాడు. రైల్వే పరిపాలనాపద్ధతిలో అమెరికన్లనుంచినేర్చుకోవలసింది చాలా ఉన్నదని ఒకరైల్వే బోర్డు ఉద్యోగి అన్నాడు.

పెసిఫిక్ అట్లాంటిక్ ప్రాంతాలలో అమెరికన్ స్థావరాలు

ఉంచుకోవాలని నౌకాశాఖకోరిక

వాషింగ్టను, సెప్టెంబరు 5: పెసిఫిక అట్లాంటిక్ మహాసముద్రాలలో అమెరికా అనేక స్థావరాలు ఉంచుకోవాలని అమెరికా నౌకాశాఖ యీదినం కోరింది.

యుద్ధానంతరం అమెరికా భద్రతకు యీ స్థావరాలు ముఖ్యమై యుండునని తెలుపబడెను.

కొలైన్, అలాస్, హవాయి, బెర్ముడా, గ్వామ్, టినియన్ పెసాన్ సమూహం, బానిన్సు, నాట్కా-నో ద్వీపావళి, టైకస్, మేనస్, పిలిప్పీన్సులను ప్రధాన స్థావరాలుగా నుంచుకోవాలి ఆవశ్యకమని నౌకాశాఖ అమెరికా కాంగ్రెసుకు విపార్సు చేయగలదని నౌకాశాఖ సహాయకార్యదర్శి యస్ హెచ్. హాన్సెల్ తెలిపాడు.

అట్లాంటికులో అజెంటినా, న్యూఫౌండులాండు, బర్ముడా, యూనిటెడ్ కింగ్డమ్, సాన్‌జువాన్, కోకోనాలో స్థావరాలను అమెరికా ఉంచుకోవాలని నౌకోద్యోగులు అనుచున్నారు.

గ్రీన్‌లాండు ఐస్‌లాండు ఉత్తరాధ్రువ ప్రదేశాలలోని స్థానాల విషయమై ప్రశ్నించగా నౌకాశాఖ సహాయ కార్యదర్శి హాన్సెల్‌గారును కార్యదర్శి జేమ్సు ఫారెస్టాల్ గారును ప్రస్తుత్తర మివ్వలేదు. "మేము కరైల్సువల్ల సంతోషించడం లేదు" అని హాన్సెల్ చెప్పాడు.

ఈ పెద్ద స్థావరాలేగాక ఎన్నివిమానాలు, క్వాజాలీన్ ట్రక్ కూడా మనవనాలు నిలవటానికి ఉండాలి. ఆతరచేశాలు యీ స్థలాలను బలపరుచుకోకుండా అని నుంచ ఆఫీసులో నుండడం అవసరమని యీ ఉద్యోగి అన్నాడు. (రాయిటరు)

రాయలసీమ కళాపరిషత్తు

హిందూపురం, సెప్టెంబరు 6: ఈ పరిషత్తు మహాసభ సమావేశమును ఏలూరును ఆహ్వానిస్తూ కె. ఎస్. చౌదరిగారు పరిషద్వ్యక్తుడు రాజారావుగారికి వ్రాశారు. పరిషత్తువారు ఆహ్వానం అంగీకరిస్తారు.

ముద్దు లొలుకు ముఖారవిందము

మీరు యెన్నడును బడయజాలని గొప్ప ఆస్తి, ముద్దులొలుకు ముఖారవిందము.

పేపనూసెతో చేయబడిన మార్గోసబ్బు ఒక్కటే నిజమైన సబ్బు. పేపనూసె చర్మమునకు అమూల్యమైన తైలమని చర్మ నిపుణుల ఉద్దేశము.

ప్రతిరోజు మార్గోసబ్బును వాడి మీ ముఖలావణ్యమును కాపాడుకొనుడు.

మార్గో సబ్బు

టాయిలెట్ & మెడిసనల్

కలకత్తా కెమికల్

నాన్ కమిషన్డు ఆఫీసరులకు ఆర్. ఐ. ఏ. ఎఫ్. వారు కొత్త బ్రాంచిని ప్రారంభించారు. ఈ బ్రాంచిలో అత్యుత్తమ తరిఫీదు, అనుభవం లభిస్తాయి. వాటిమూలంగా అనేకమంది పురుషులు పౌరజీవితంలో విజయవంతంగా కాలం గడపగలరు. ఆర్. ఐ. ఏ. ఎఫ్. లోని అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంటులు భారత వైమానికులకు చెందిన ఆఫీసుపనులను, వారి యోగక్షేమాలను చూచువంతలో కమాండింగు ఆఫీసరులకు సహాయపడుతూ బాధ్యతగల ఉద్యోగం నిర్వహించాలి. ఉద్యోగ కాలపరిమితి తరువాత ఆర్. ఐ. ఏ. ఎఫ్.లో వుండనివారికి గవర్నమెంటు లాభం చేస్తుంది. గవర్నమెంటు తన కంట్రోలులో గల అనేక వుద్యోగాలలో సైన్యాలలో పనిచేసినవారిని నియమించడానికి పూచీయిస్తున్నది.

యోగ్యతలు

విద్య: ఇండియన్ యూనివర్సిటీలో బి. ఏ. ప్యాసయి యుండుట కనీసపు యోగ్యత. వయస్సు: 20–38 సంవత్సరముల మధ్య. ఆరోగ్యము: వైద్య పరీక్షలో తగినట్టుగాయుండి, ఏ వ్యాధులు లేకుండ యుండవలెను. హోదా: అర్హతలు 2-వ క్లాసు ఎయిర్ క్రాఫ్టమన్‌గా తీసుకొనబడుతుంది. తరువాత యాక్టింగు సార్జెంటు హోదాకు ప్రమోటు చెయ్యబడుతుంది. శిక్షణ ప్రారంభమగుటతోడనే జీతము ఇవ్వబడును.

జీతములు: యాక్టింగు సార్జెంటుకు నెలకు రు. 115 రు. ఫ్లయిట్ సార్జెంటుకు నెలకు రు. 130 రు. వారంట్ ఆఫీసరుకు నెలకు రు. 200 రు. సౌకర్యములు: సహాయక ఉద్యోగులందరకు భోజనము, దుస్తులు, వసతిచేతము, వైద్యము ఉచితము, రాయల్ ఇండియన్ వైమానికులకు వర్తించు ఇతరసౌకర్యములన్నియు ఇవ్వబడును.

దరఖాస్తు చేయు విధము

సమీపములోని రిక్రూటింగు ఆఫీసులో అడుగుటగాని, వ్రాసి తెలుసుకొనుటగాని చేయుడు.

రిక్రూటింగు ఆఫీసుల పట్టిక యిది:—

మద్రాసు: పురుసేటు హైస్కూలు, హాంట్‌రోడ్ పోస్టుఆఫీసు.

బెంగుళూరు: కబ్బాన్ రోడ్.

తిరుచునాపల్లి: మధుర రోడ్.

బెజవాడ: బందర్ రోడ్.

వేలూరు: 15 ఆఫీసర్సు హైస్కూలు.

మైసూరు: గాంధి సర్కిల్.

AAA 1491

చనుకు నుసిమున్నిన పొడ దంచుట రన మిత్రు రాంధ్ర దారలను హుచా పోగొట్టనిలంచి అమెరు తెలుపును.

జాతకఫలములు

జననతేది, జన్మనాలమొదలియలుగాని, ప్రస్తుత వయస్సుతో 2 అరచేతుల ముద్రలుగాని పంపినచో జాతకుని ఆయుర్యారోగ్యములు; కళత్రసుఖము. సంతానము ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపెదము. 5 ప్రశ్నలకు గాని. 1 సం॥ వరకు దూసవారీ ఫలములుగాని రు 1-4-0 అగును.

మేనేజరు, శ్రీ ఆంధ్రజ్యోతిషాలయం, గోపాలపురము.

(వయా) తణుకు, పశ్చిమగోదావరిజిల్లా



జాగ్రత్త! జాగ్రత్త!!

కవరను లంగారు - కావలసినవుడు. పొట్టు చేసుకోవచ్చును.

ఉంగరములు

ఇవి లంగారు గిట్టుకెక్కినవి గాక బంగారు రోలాడు కడ్డిమీద లంగారు రేకు తొడుగబడి యుండి. గట్టి బలిమీద ఎక్కువ గారంటీ.

ఉంగరము 1-కి రూ. 10-0-0. వి. పి. ఖర్చు రూ. 0-10-0.

టి.సి. నాగలింగప్పకో 280. వాల్‌టాక్సురోడ్. పి. టి. మద్రాసు.

ఏజంట్సు :- శ్రీ కె. ఎస్. తిమ్మప్పశెట్టిగారు, గోపువారి బిల్డింగ్సు, బెజవాడ.



వేలాదిమంది జనులు అనవసరంగా మలబద్ధం, పైత్యం, శిరస్సులు మొదలగు వాటితో బాధపడుతారు. అందువల్ల వారికి శక్తి తగ్గిపోయినది. పొట్టలో నాశనమవుతున్నది. వారికి తెలియగా తలనొప్పి, వస్తువులు కంటుంది. శరీరంలో నీరసం, మనస్సులో తికమక పడిపోవుచుంటాయి. ఇదంతా శరీరంలో పుండే అపరిశుభ్రత పదార్థములు మళ్ళీ మళ్ళీ అడ్డుకుంటూ వుండటంవల్ల సంభవిస్తున్నది. అంద్రూస్‌ను నమ్మకంగా ఒక గ్లాసు తీసుకుంటూ ఈ విషయాలను సరిచేయుము. పీడకలను పీడించే ఇలాంటి చిన్నచిన్న కష్టములన్నీ అతిశీఘ్రంగా తొలగిపోతాయి.

మొట్ట, అంద్రూస్ మిశ్రమము, నాలుకను శుద్ధంచేసి శోభకూర్చును.

పిన్నటి అంద్రూస్ కడుపులో చేరుకొని అన్నమును సరిగా చేయును.

తరువాత, అంద్రూస్ లీవర్‌కు బలం కలిగించి పిత్తమును తక్కువగా చిమ్మును.

చిట్టచివర మీ అంతఃపారిశుద్ధతను పూర్తిచేయుటకై మీ ప్రేగులను విస్తరింగా శుద్ధపరచును. కష్టకారకములైన విషముల నడి కుదిచిస్తాయి. మలబద్ధం లేకుండా చేయును. రక్తం శుద్ధిని కలిగించును. తర్వాతను శుభ్రపరచును.

అంతఃపారిశుద్ధతకోసం మీరు సక్రమంగా వెనుకోవలసినది

ANDREWS LIVER SALT

ఆండ్రూస్ లివర్ సాల్టు

ఆరోగ్యకర పానీయం - బలవర్ధక విశేషన కారకం

Health Drink — Tonic Laxative

116

ఆరోగ్యము, బలము, ఆనందమునకు



మాత్రమే వాడుడు.

హామతులహపనులతో ప్రతిచోట అద్భుతమును

అన్నివిధముల బ్యాంకింగు సౌకర్యములకు

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్.

(స్థాపితము — 1923) మచిలీపట్టణము.

ప్రకటన

బ్యాంకుయొక్క విశాఖపట్టణముశాఖ

ఆదివారం 9-9-45-వ తేదిని ఉదయం 11-0 గంటలకు ప్రారంభపడును.

వారణాసి కృష్ణమూర్తి,
ఎం. ఎ., బి. కాం., ఎల్.ఎల్. బి., సి. ఎ. ఐ. బి.
జనరల్ మేనేజరు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

నోటీసు

తిరుపతిలో బ్రహ్మోత్సవము

యాత్రికులకోసం కొరకుగాను, తిరుపతిలో రాబోవు బ్రహ్మోత్సవము నకుగాను ఇల్లులుంచుకు యాత్రికులకు ఎటువంటి సౌకర్యములు కలుగజేయుటకు గాని, చార్జీలలో కన్సెషన్ యివ్వటముగాని కలదా అని తెలియజేయవలసిందిగా కోరుచున్నారు వింతింపబడుచున్నారు.

కాబట్టి యీ విషయమునకు తిరుపతికి ప్రయాణము చేయదలచిన ప్రజలు ఇంకా శ్రేయస్సుకొరకే మరలా యీవ్యవహారమును పత్రికల ద్వారా ప్రకటించుచున్నది. ఇచ్చట పైకన్నదాను ట్రాఫిక్ ప్రయాణికులలో కలియుచున్నది.

ఆంధ్రవిశ్వవిద్యాలయం మూర్చరాదు

గుంటూరులోనే ఉంచాలని వైద్యసంఘ తీర్మానం

గుంటూరు, సెప్టెంబరు 4: ఆంధ్ర విశ్వవిద్యాలయం గుంటూరులోనే ఉంచవలెనని, దాన్ని మరుగుపరచరాదని ఇండియన్ మెడికల్ ఎసోసియేషన్ శాఖా సంఘము డా॥ వి. హెచ్. యస్. రాసన్ అధ్యక్షతన 1 తేదీ సాయంత్రం సమావేశమైనపుడు తీర్మానం చేశారు. గుంటూరులో మెడికల్ కాలేజీ స్థాపించాలని సర్కారు వారిని ఆంధ్ర విశ్వవిద్యాలయం వారిని కోరుతూ తీర్మానించారు. సంఘ సభ్యులు డా॥ రామమూర్తిగారి మృతికి పలువురు తీర్మానం చేశారు.

గాంధీ మహాస్మారకు నూలు తులాభారము

నిడదవోలు, సెప్టెంబరు 4: రామరుల ఏనెస్సీలోని కోయిలు, భర్తారులు అనే కొండజాతులవారు వచ్చే గాంధీజయంతి నాటికి తాము వడికిన నూలు సేవాగ్రామం తీసుకొనిపోయి మహాత్ముడు నూగినంత పడుకునూలును కానుకగా సమర్పించ సంకల్పించారు.

శ్రీకాకుళం జిల్లా అని పేరు పెట్టాలి

ప్రజామండలి ప్రముఖుల విన్నపం

శ్రీకాకుళం, సెప్టెంబరు 4: మద్రాస్ సివిల్ సప్లయిస్ కమిషనరు డిక్సన్ గారు 1 తేదీన వచ్చినపుడు శ్రీకాకుళం డివిజన్ ప్రజామండలి తరఫున బి. వి. ఆర్ పెట్టి, బి. నాగేశ్వరశాస్త్రి యిర్రా శంకరశాస్త్రి కోరా అప్పారావునాయుడు ప్రభృతులు వారికి కలుసుకొని ఇలా విన్నవించారు.

ఉత్తరవిశాఖజిల్లాకు శ్రీకాకుళం అని పేరుపెట్టి, జిల్లాకు శ్రీకాకుళమును ముఖ్యపట్నం చేయవలెను. సమజాతీపేట, పప్పపురాలు అనే ప్రాంతములను శ్రీకాకుళం మ్యునిసిపాలిటీలో జేర్చాలి. పట్నానికి ఉత్తరంగా నతీదీరాన్ని రాతిగట్టు కట్టి వేసిన రైలుస్టేషన్‌వైపున పట్నపరిమితి పెంచ వీలగును. నీటికొరాయాలా సౌకర్యం కలిగించవలెనని విన్నవించారు.

డిక్సన్ గారు సాకల్యంగా ఆలకించి శ్రీకాకుళం ఉత్తరవిశాఖలో పెద్దపట్నం కనుక చాలా అవకాశాలు కలవనియు ముఖ్యపట్నం చేయించను కృషిచేయాలనియు తెలిపారు.

'కాంగ్రెసుకు విజయము తప్పదు'

గుంటూరు, సెప్టెంబరు 4: "కాంగ్రెసుకు వచ్చే ఎన్నికలలో అఖండ విజయం తప్పదు"పని శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారు 1 వ తేదీ సాయంత్రము ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘ ప్రారంభోత్సవము చేస్తూ ఉపన్యసించారు. డాక్టరు సూరి భగవంతంగారి అధ్యక్షతన సభ జరిగింది. లక్కరాజు సుబ్బరావుపంతులు గారు, కొండా వేంకటప్పయ్యపంతులు గారు సభకు వచ్చారు.

డా॥ భగవంతంగారు అయ్యదేవర కాళేశ్వరరావుగారిని విద్యార్థులకు హితబోధచేయ గోరుమా మంత్రివర్గం ఏర్పడగానే యీ విద్యాలయానికి ఎక్కువ గ్రాంటులు యివ్వాలని చెప్పారు.

కాళేశ్వరరావుగారు తమ్ము ఆహ్వానించినందుకు కృతజ్ఞత తెలుపుతూ కాంగ్రెసుకు వచ్చే ఎన్నికలలో విజయం తప్పదన్నారు. భారత నాగరికతను గురించియు, గాంధీజీ నాయకత్వమును గురించియు విపులంగా ముచ్చటించారు. భగవంతంగారి వందన వాచకంతో సభ ముగిసినది.

విద్యార్థి కాంగ్రెసు ప్రచారం

రాజమండ్రి, సెప్టెంబరు 4: పట్టణ విద్యార్థి కాంగ్రెసువారు తిరుపతిరాయ కాంగ్రెసు భవనంలో నిన్న సాయంత్రం యస్. రామలింగరాజుగారి అధ్యక్షతన సభచేశారు. కందాళం సుబ్రహ్మణ్య తిలకుగారు విద్యార్థి కాంగ్రెసు పుట్టుక అభివృద్ధులను గురించి ఉపన్యసించారు. అఖిల భారత విద్యార్థి కాంగ్రెసు ఉపాధ్యక్షుడు రవీంద్రవర్మగారు కర్తవ్య బాధ్యతలను గురించియు, ఆటంకములను గురించియు ముచ్చటించారు. ఆంధ్రవిద్యార్థి కాంగ్రెసు కార్యదర్శి బి. పోకంచంద్ర భాస్కరరావుగారును, క్రొవ్విడి లింగరాజుగారును ఉపన్యసించారు.

కాకినాడ

స్థానిక విద్యార్థి కాంగ్రెసువారు మల్లిఖార్జునపేట పట్టణంలో 2 సాయంత్రము సంతపేరుపూర్యులో సభచేశారు. రవీంద్రవర్మగారు ప్రస్తుత రాజకీయములను గురించి, విద్యార్థి సంస్థలను గురించి ఉపన్యసించారు. మిలిటరీ వంటి తిరుమలరావుగారు విద్యార్థి కాంగ్రెసును బలపరచవలసినదని హెచ్చరిక చేశారు. వీరాచారి, బి.యస్ పాత్రుడు బి. పోలి. చం. భాస్కరరావుగారలు ఉపన్యసించారు.

కొలహాయ్ శృంగాధిరోహణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5: హిమాలయ పర్వతాలలో 18000 అడుగుల ఎత్తుమున్న కొలహాయ్ శృంగానికి ముప్పైనాలుగు శౌర్యవీర యువకులు యాత్రకట్టారు; వీరిలో ముగ్గురుమంచుకు ఎల్లాగో అప్పటికి ఈ శృంగాగ్రాన్ని అధిరోహించగలిగారు. ఆకొండ కొనమీద వీరికొక పద్దు కొరికింది. అందులోకొన్ని రూపాయలు, ఒక ఉత్తరము, ఒకసుపాకిందు ఉన్నై. గత సంవత్సరం ఈ కొండకొనమీదకి ఒంటరిగా ఎక్కిన ఒక అమెరికన్ ఈ పద్దును అక్కడ విడిచిపెట్టాడు.

సంజాన్ రాష్ట్రీ యువక సంస్థ కార్యదర్శి సాహసమైన పబ్లిక్, వారే ఈ దేశానికి నాయకుడు.

పత్తిగింజల ఎగుమతి

కర్నూలుజిల్లాలో నిషేధం

కర్నూలు, సెప్టెంబరు 4: ఈ జిల్లా నుంచి పత్తిగింజలు ఎగుమతి చేయరాదని 1 తేదీన జిల్లాకలెక్టరు అధ్యక్షతన జరిగిన ఆహారకమిటీ సమావేశంలో తీర్మానించారు. ధాన్యసేకరణ విధానమును పచ్చే ఫసలీలోకూడ అమలుసంధించి నిర్ణయించారు. కొర్ర, రాగి, సజ్జ, అరికలు మొదలగు నాటిని రేషన్ వస్తువులుగా పరిగణించకుండునట్లు సివిల్ సప్లయిస్ కమిషనరును కోరుటకు తీర్మానించారు. జిల్లా బియ్యపు కోటాను ఇంకను 500 టన్నులు హెచ్చించవలసినదిగా సివిల్ సప్లయిస్ కమిషనరుకు వ్రాస్తానని కలెక్టరు సభ్యుల కోరికపై మాటఇచ్చాడు.

కాంగ్రెస్ ప్రచారకుల జీవనకథలు

నిడదవోలు, సెప్టెంబరు 4: కొప్పూరులోని గ్రామిక ధర్మసాధన సంఘమువారు ఆంధ్రదేశమందలి కాంగ్రెసు (స్త్రీ పురుష) ప్రచారకుల జీవిత చరిత్రములను ప్రచురించ సంకల్పించారు. ఇప్పటికి 40 మంది చరిత్రలు చేరినవి. అజ్ఞాతులైన అట్టి వారల చరిత్రలెవరైనా పంపిస్తే సంతోషిస్తారు.

విజయనగరం

కవీంద్రవర్మగారు ఆగస్టు 31 న వచ్చి రాత్రి విద్యార్థి కాంగ్రెసు సర్కస్లను కలుసుకొని ముచ్చటించారు. సెప్టెంబరు 1 సాయంత్రం కస్తూర్బా స్మారక పతనమందంలో విద్యార్థి సభలో ఉపన్యసించారు. అనంతరం మ్యునిసిపల్ పార్కు బహిరంగసభలో యుద్ధసందర్భమును గురించి, విద్యార్థి సంస్థలను గురించి- ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గురించి దీర్ఘోపన్యాసం చేశారు.

సువ్వులు రవాణా

సువ్వుల రవాణా యికముంగు యీ దినవరీతి జరగాలని జోనులపద్ధతిని సివిలు సప్లయిసుశాఖవారు నిర్ణయించారు. 1945-46 లో సరకు నిలవ ఏనుసరించి ఆదవపు జిల్లాలనుండి లోటుజిల్లాలకు ఎగుమతి పెర్మిటులను జిల్లా కలక్టరులు యిస్తారు:-

1. ప. గోదావరిమండి-కృష్ణ, గుంటూరు, నెల్లూరు, కోయంబతూరు, ఉ. ఆర్కాడు, మదరాసు, చంగల్పటు.
2. కడపమండి-మదరాసు, చంగల్పటు.
3. అనంతపురమండి - చిత్తూరు, మధుర, రామ్నాడు, తిన్నవెల్లి, తంజావూరు.
4. బళ్లారిమండి-కర్నూలు, దక్షిణ ఆర్కాడు, తంజావూరు, మధుర.
5. సేలంమండి-మలబారు, నీలగిరి, కోయంబతూరు.

మదరాసు రేడియో

సెప్టెంబరు 9 ఆదివారం

(ని. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30 మ॥ 2-30 పార్థసారథి కళ్యాణరామన్ ఉ॥ 9-0 తమిళనాటకం. మ॥ 1-0 రా॥ 8-0 టి. యస్. వాసుదేవన్ మ॥ 2-10 ఏ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి మ॥ 3-0 కే. ఏ. శ్రీనివాసన్ సా॥ 4 30 పిల్లలకై తెలుగులో ప్రసారం. సా॥ 5-30; రా॥ 8-45 శిష్టు బ్రహ్మయ్యశాస్త్రి (ఫిడేలు) రా॥ 9-40 యూరోపియన్ సంగీతపు రికార్డులు

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; సా॥ 7-30 తెలుగులో వార్తలు.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5.0 సి. ఆర్. కారద (వీణ) 6.0 కాలైకాల్ దుమ్మాల్ ఏ. దాపూర్ రా॥ 8.0 టి. యం. త్యాగరాజన్ రా॥ 9-55 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, సెప్టెంబరు 7:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు డిటో అపిమువెం 75-8-0 వేరుసెనగనూనె (ఇంగ్లీసు కాండి 500 పౌను గంటి) 1-కి టెక్సు రకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (పేల్స్‌టూక్సుతో సహా) డు. 156-0-0 పెంకాయనూనె 38 పౌనుగం డబ్బా 1-కి 20-0-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0 వెండోరకం కొరడాచేరి 95-0-0: 105-0-0 : ఆముదము (మిల్ డిలివరి) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుదగంది 195-0-0 చక్కెర : కాన్పూరు 51-0-1. 51-10-4.

బంగారు: వెండి : నేటి మధ్యాహ్నం 1 గంటకు వరను 1-కి (చిల్లరదర) 49-0-0 పెట్టా బంగారు తులం 71 12-0. వీరవెండి తులము 100-కి (రెడి) 123 8-0 తులం వెండి 1-కి 1-4-6

గాంధీ జోస్యులు

భవిష్యత్తు గురించి 5 ప్రశ్నలకు బదులు రు. 1-0-0 వి. పి. ఖర్చు 0-5-0. జయవిజయరక్షి అదృష్ట యంత్రం. రు. 3. జాతకనకలు. తక్క జాబు వ్రాయువారాలం వృత్తి తెలుపవలెను.

హనుమాన్ ఆశ్రమం, తిరుత్తణి. M. S. M.

చిత్రకోట ఉబ్బసమందు

(Registered)

ఈ మందు ఒక పొడాడు 21-9-45 పొర్ణమినాడు తీసుకుంటే ఉబ్బసవ్యాధి శాశ్వతంగా నయమవుతుంది. జాబులు యింగ్లీషులో వ్రాయండి.

SHUBH CHINTAK KARYALAYA, Chitrakot (Banda) U. P.

ఆర్.సి R.C యింగువ

ఇది ప్రాస్పెక్టసు కాదు ప్రకటన మాత్రమే.

(ఈ ప్రాస్పెక్టసు కాపీమీద, ఇండోరు, జాయింటు స్టాక్ కంపెనీల రిజిస్ట్రారుచేత ధృవపరచబడినది. 1936 యింగ్లీషు కంపెనీల చట్టము సెక్షను 277 (A) క్రింద, నమోదైనట్లు కాపీమీద, బెంగాలు, జాయింటు స్టాక్ కంపెనీల రిజిస్ట్రారుగారికి అందజేయబడినది.)

దిగువ వరసులందు లోబడి, యీ షేర్లకు కేంద్ర ప్రభుత్వమువారి అంగీకారము పొందదగినవి, (i) బ్రిటిషు యింగ్లండులోనుగాని, బ్రిటిషు యింగ్లండులోనుండు కంపెనీకి చెల్లింపబడవలసిన ధనమునందు, బ్రిటిషు యింగ్లండులోనే తిరిగివ్వబడి, బ్రిటిషు యింగ్లండులోనుండు ట్రాన్సఫరులలోనే చెల్లింపబడవలసిన, (ii) నడపు గవర్నమెంటువారి ఆధిపత్యమునకు లోబడి యుండు ప్రదేశములందు పరిశ్రమలు స్థాపించుటకు సౌకర్యమగునట్లు మూలధనము నిర్దిష్టమైన కాలమునకు వడ్డీలేక యివ్వబడును. అట్టి కాలమ్యాటిక్ ప్రమాణ పత్రములు పంపిణీ చేయవలసినవని కోరినప్పుడు, ఉండుట తరుణము వచ్చినపుడు (కాల పెట్టుకం చెల్లింపుతో సంబంధించినవిమాత్రం) కేంద్రప్రభుత్వమువారికి శాశ్వతరీతిగా తోరిసే తప్పు. అట్టి మొత్తములను పంపిణీచేసే రాజమార్గము. అందులో పూర్తి తప్పులేనివి పంపుటలో అధికారవారసులు లేదా నిర్వాహకులు అనుగుణమైన ప్రయోజనములు నిమిత్తమై వినియోగింపబడును తోరినని తప్పు. నడపు గవర్నమెంటుప్రజలు పంపిణీలు మొత్తములు ఉపయోగ చేయబడవు. ఈ అంగీకారమొసగుటలో ఏ స్థితులు యొక్క ఆధిపత్యమునగాని, దాని గురించి చేసిన యోగ్యతలు కుంటుపడుట, చెల్లించిన దీ అధిప్రాయము మీద కుంటుపడుగాని బాధ్యతగా గవర్నమెంటువారు మొత్తాన్నంతు వహించరు పక్షముగా కలిగినదానిపట్ల పక్షపాతము వహించుటకు వీలుగలదని తెలిపినదానిని